సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం 22, ఏప్రిల్ 2025 8 పేజీలు



# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం

- 100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ
- త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు
- 9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం
- యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి
- మధిర రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం





6లో





# భద్రాద్రి రామున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలంలో ఉప ఎన్ని వస్తే బిఆర్ఎస్ పార్టీదే గెలుపు తధ్యమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గుర్తించిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మి మోసపోయామని తిరిగి కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సోమవారం భద్రాచలం విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు మర్యాదపూర్వకముగా ఆహ్వానించారు. అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, భద్రాచలం పట్టణంలో ఉన్న టూరిజం హెూటల్‌లో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ కార్యకర్తల ఉద్యమకారుల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారం చేపట్టి 16 నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమేత్తారు.

2లో



# ఇదెక్కడి న్యాయం సారూ...

- ఇసుక కాంట్రాక్టర్లకు రెడ్ కార్పెట్ ..
- గిరిజన రైతులపై జులుం
- అటవీ శాఖ అధికారుల ద్వంద్వనీతి
- ఫారెస్ట్ రూల్స్ పేదవాళ్ళకేనా?
- న్యాయం కోరుతూ రోడ్డెక్కిన గిరిజనం



2లో

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- పేదవారికి ఒక న్యాయం బడాబాబులకు మరొక న్యాయం అనేలా ప్రవర్తిస్తున్న అటవీ శాఖ అధికారుల తీరుపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ద్వారా పట్టా పొందిన భూముల్లో సాగు నీటి కోసం బోరు వేయడం నిబంధనలను అతిక్రమించడమేనని సదరు బోరుబావిలో బండరాళ్లు వేసి పూడ్చడానికి ప్రయత్నించిన అటవీ శాఖ అధికారులకు ఆర్ఓఎఫ్ఆర్ భూమిలో ఎటువంటి అనుమతులు లేకుండానే తవ్వకాలు చేపట్టి ఆ మట్టిని ఇసుక ర్యాంపులకు రోడ్లను నిర్మించడానికి వినియోగించడం చట్ట విరుద్ధమని తెలియదేమోనని గిరిజనులు మండిపడుతున్నారు. చర్ల మండల పరిధిలోని పులి గుండాల గ్రామానికి చెందిన గిరిజన రైతు మిడియం లక్ష్మి తనకు ప్రభుత్వం పట్టా ఇచ్చి హక్కు కల్పించిన భూమిలో సాగునీటి కోసం అధికారుల అనుమతితో నిర్మించిన బోరుబావిని ఆదివారం చర్ల అటవీ శాఖ అధికారులు మహిళా రైతుపై దౌర్జన్యం చేసి ఆ బోరు బావిలో బండరాళ్లు వేసి పూర్తి చేసే ప్రయత్నం చేశారు.

# అంతర్ జిల్లా బైక్ దొంగలు అరెస్ట్

- అరెస్టు చేసిన వియం బంజర పోలీసులు.
- పోలీసు అదుపులో ఇద్దరు నిందితులు
- 18 ద్విచక్ర వాహనాలు రికవరీ
- మీడియా సమావేశంలో ఏసీపీ రఘు

వివరాలు 8లో..





# ఐఈడీ పేలి జవాను మృతి

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్)- ఛత్తీస్ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో సోమవారం దుర్ఘటన చోటుచేసుకుంది.రహదారి నిర్మాణ పనులకు రక్షణగా ఉన్న జవాన్ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి అమరుడయ్యాడు. బీజాపూర్ జిల్లా మొర్మేడు అటవీప్రాంతంలోని తోయనార్, ఫర్సేగఢ్ గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న రహదారి పనులకు భద్రత కల్పించే విధుల్లో ఉన్న 19వ ఛత్తీస్ఘఢ్ ఆర్మడ్ ఫోర్స్ కు చెందిన కానిస్టేబుల్ మనోజ్ పూజారి రహదారిలో భద్రతా బలగాలే లక్ష్యంగా మావోయిస్టులు అమర్చిన ఐఈడీపై కాలు వేయడంతో అది పేలి అతడు అక్కడిక్కడే మరణించాడు.

2వ పేజీలో...

సూర్య
www.suryaa.com
మంగళవారం 22, ఏప్రిల్ 2025

# భద్రాద్రి రామున్ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

మొదటి పేజీ తరువాయి



గులాబీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కెసిఆర్ నాయకత్వంలో పార్టీని ముందుకు తీసుకువెళ్లాలని పార్టీ కార్యకర్తలు ఆధ్వర్యంలో పడవద్దని పార్టీకి కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని పోయే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని గులాబి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తల సమస్యలను కెసిఆర్ దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.. ఏ చిన్న అవసరమున్నా తనను కార్యకర్తలు సంప్రదించవచ్చునని అందుబాటులోఉంటానని ప్రతి కార్యకర్తలను కాపాడుకోవడంలో బాధ్యతగా ఉంటానని తెలిపారు.ఎంతో కష్టపడి ఎన్నో పోరాటాల త్యాగాలతో తెలంగాణను తెచ్చుకుందామని తెలంగాణను తెలంగాణను కాపాడుకోవడం లో బీఆర్ఎస్ పార్టీ ప్రతికార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులున్నా భద్రాద్రి అభివృద్ధికి మూడు పైసలు తేలేదనిఎద్దేవా చేశారు.ఆత్మీయ భరోసా కింద నిరుపేదలకు తప్పుడు హామీలు ఇచ్చి మోసం చేసినకాంగ్రెస్ సర్కార్ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కళ్ల ముందే మన తెలంగాణ ఆగమవుతుంటే చూస్తూ ఊరుకోవద్దు,కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాల్సిన అవసరం ఉందని గులాబీ నాయకులకు కార్యకర్తలకుఆమె పిలుపునిచ్చారు.అప్పులపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పే అబద్ధాల మాటలు ప్రజలు గమనించారని అన్నారు.2004లో చచ్చిన పీనుగలా ఉన్న కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిందని ఆమె గుర్తు చేశారు.2004లోనే తెలంగాణ ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పదేళ్లపాటు ప్రజలను ఏడిపించిందని అన్నారు.వందల మంది తెలంగాణ బిడ్డల ప్రాణాల త్యాలతో తెలంగాణ ఇచ్చారు తప్పా ఉట్టిగా ఇవ్వలేదని, రూ లక్షా 60 వేల కోట్లుపైగా అప్పు తెచ్చిన సర్కారును ప్రశ్నిస్తే బుకాయిస్తున్నారని ఆరోపించారు.తెచ్చిన రుణాన్ని ఏం చేశారని అడిగితే సమాధానం కూడా ఇవ్వడం లేదన్నారు. తెచ్చినఅప్పులను ఎక్కడ ఖర్చు చేశారో ప్రభుత్వం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రూ 40 వేల కోట్ల విలువైన భూములను రూ 10 వేల కోట్లకు ప్రభుత్వం తాకట్టు పెట్టిందని,రూ 10 వేల కోట్లతో రైతు భరోసా, రుణ మాఫీ చేశామని మంత్రులు దొంగ మాటలు చెబుతూ రైతాంగాన్ని మోసం చేసిందని నిప్పులు సెలరేగారు. రైతందానికి ఇప్పటివరకు 60 శాతం మందికి రుణ మాఫీ కాలేదని, 50 శాతం మందికి రైతు భరోసా రాలేదని, అప్పుతెచ్చిన రూ 10 వేల కోట్లు ఎక్కడ పోయినట్లు ?అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అనేక కల్లిబొల్లి మాటలు నెరవేర్చలేని లేనిపోని హామీలు ప్రజలకు ప్రజల ఉసురు పోసుకుంటుంది కాంగ్రెస్ సర్కార్ అని ధ్వజమెత్తారు.అన్ని రంగాల్లో తెలంగాణను నెంబర్ వన్ గా నిలబెట్టిన ఘనత కేసీఆర్ దే అన్నారు..రాష్ట్ర అభివృద్ధి కోసం ఒక్క సెకను విశ్రాంతి తీసుకోకుండా కేసీఆర్ పని చేశారన్నారు .సీతారామ ప్రాజెక్టును నిర్మించి 3.5 లక్షల ఎకరాలకు కేసీఆర్ నీళ్లు అందించారన్నారు.తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లా నుంచి పుట్టిందని అన్నారు.1969లో ఖమ్మంలో మొదలైన తెలంగాణ ఉద్యమం రాష్ట్రమంతా పాకిందన్నారు.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరి ద్రోహిగా మిగిలిపోయారని అన్నారు.భద్రాచలంలో ఉప ఎన్నిక వస్తే గెలుపు బీఆర్ఎస్ పార్టీదే తధ్యమని ధీమా వ్యక్తం చేశారు.అలాంటి ద్రోహులను చాలా చూశాం... కుట్రలు చూసాం..తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మాటలకుమోసపోతే గోస పడుతారని కేసీఆర్ పదే పదే అన్నారు.. ప్రజలను మోసం చేయడం కాంగ్రెస్ నైజమని అన్నారు. తెలంగాణలో గులాబీ పార్టీ శ్రేణులు కు పార్టీ భరోసాగా ఉంటుంది పార్టీని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని పార్టీ అభివృద్ధి అంకితభావంతో పనిచేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు.

# ఇదెక్కడి న్యాయం సారూ..

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రయత్నంలో భాగంగానే మహిళా రైతును బెదిరింపులకు గురి చేశారు. బోరుబావుల నిర్మాణం చేపట్టకూడదని హుకుం జారీ చేశారు. ప్రభుత్వం సాగు చేసుకోమని పట్టా ఇస్తే అటవీశాఖ అధికారులు మోకాలడ్డుతుండడంతో ఆగ్రహించిన పులి గుండాల గ్రామ గిరిజనులు సోమవారం ఉదయం కాంగ్రెస్ నాయకుడు, పులిగుండాల మాజీ సర్పంచ్ సోడి చలపతి నేతృత్వంలో చర్ల, భద్రాచలం ప్రధాన రహదారిపై మూడు గంటల పాటు రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో వల్ల ఇరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. బోరు బావిలో బండరాళ్లు వేసి తమ బతుకును ఆగం చేయాలనుకున్న బీట్ ఆఫీసర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని, మహిళా రైతు మిడియం లక్ష్మికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సోడి చలపతి మాట్లాడుతూ ప్రభుత్వం పట్టా ఇచ్చిన భూమిలో సాగు చేసుకునేందుకు బోరుబావిని నిర్మిస్తే తప్పు అని చెప్పే అధికారులు సత్యనారాయణపురం గ్రామపంచాయతీ పరిధిలోని శివలింగాపురం గ్రామంలో ఆర్ వో ఎఫ్ ఆర్ భూములను తవ్వి ఇసుక ర్యాంపుకు రోడ్లు వేస్తుంటే ఎందుకు చూసి చూడనట్లు పోతున్నారని ప్రశ్నించారు. పేద గిరిజన రైతులకు ఒక న్యాయం ఇసుక కాంట్రాక్టర్లకు మరొక న్యాయమా అని మండిపడ్డారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర అటవీ శాఖ చైర్మన్ పొదెం వీరయ్య హుటాహుటిన చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాస్ తో కలిసి వచ్చి గిరిజన రైతులతో మాట్లాడారు. అటవీ శాఖ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో రాస్తారోకోను విరమించారు.

### ద్వంద్వ నీతి తగునా సారు....?

అడవిని పరిరక్షిస్తూ అడవి గ్రామాల ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండవలసిన అటవీ శాఖ అధికారులు ఇసుక కాంట్రాక్టర్లకు రెడ్ కార్పెట్ పరుస్తూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూముల్లో తవ్వకాలకు అనధికారికంగా అనుమతులు ఇస్తున్నారు. సదరు భూముల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు చేపట్టి టిప్పర్ల ద్వారా ఇసుక ర్యాంపులకు కంకర తోలుతున్నా చూసి చూడనట్లు ఉదాసీన వైఖరి ప్రదర్శిస్తున్నారు. గిరిజన రైతుల పట్ల మాత్రం అటవీ శాఖ అధికారులు నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్నారు. పట్టా భూములను దున్నొద్దని, అందులో బోరు బావులు నిర్మించొద్దని హుకుం జారీ చేస్తున్నారు. అన్నం పెట్టే రైతులను అడ్డుకొని ఇసుక కాంట్రాక్టర్లకు మేలు చేయడం ఎంతవరకు సబబని గిరిజన రైతులు మండిపడుతున్నారు. బడా బాబులకు ఒక న్యాయం మాకు ఒక న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు ఈ విషయంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేనీ



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలో నవ లిమిటెడ్ పాల్వంచ వారి సహకారంతో పాలకోయ తండా గ్రామంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిఎస్ఆర్ హెడ్ ఎంజిఎం ప్రసాద్, లైసనింగ్ ఆఫీసర్ కదారేంద్ర బాబు, ఏపిపి రమేష్, తహసిల్దార్ వివేక్,మున్సిపల్ కమీషనర్ సునీత, ఆర్ అండ్ బి డిఈ రామకృష్ణ, ఎలక్ట్రిసిటీ డిఈ నందయ్య ఏఈ మధు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ సహకార కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, సిపిఐ నాయకులు భూక్యా శ్రీనివాస్, బండి నాగేశ్వరరావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, రంజిత్,రవి,రాజేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఐఈడీ పేలి జవాను మృతి

మొదటి పేజీ తరువాయి

రహదారులపై భద్రతా బలగాలు నిరంతర శోధనలు జరుపుతున్నప్పటికీ వారి కన్నుగప్పి మావోయిస్టులు మందుపాతరలను అమర్చడం తీవ్ర చర్చనీయాంశమైంది.ఒకవైపు శాంతి చర్చలు జరపడానికి గన్ డౌన్ చేయడానికి సిద్దమంటూ మరోవైపు ఉనికిని చాటుకునేందుకు ల్యాండ్ మైన్ లను అమరుస్తుండడంతో వారి చర్యలపట్ల కొంత వ్యతిరేకత వస్తుందని చెప్పవచ్చు.

# డిసిహెచ్ఎస్ రవిబాబుని అభినందించిన ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిహెచ్ఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ రవిబాబు కు ఇటీవల జిల్లా నుంచి ఖమ్మం వరంగల్ హైదరాబాదు నగరాలకు రోగులు వెళ్లకుండా జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో మెరుగైన సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినందుకుగాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్స్లెన్సీ అవార్డు ఇటీవల వచ్చింది. ఈ సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి లో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు డాక్టర్ రవిబాబును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పేద ప్రజలకు మరింత కార్పొరేట్ సాయి వైద్యం అందినందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ కే . సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు కుమార్ రాజు విజయ్, సుమ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# దశదిన కర్మలకు హాజరైన ఎమ్మెల్యే.



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పగడాల పద్మా రెడ్డి దశదినకర్మలకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్ వెల్ వాహనాన్ని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్) – జూలూరుపాడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని పాపకొల్లు బీట్ (బీ)లొ ఆర్ఓఎఫ్ఆర్ భూమిలో ఆదివారం అర్ధరాత్రి అనుమతులు లేకుండా బోర్ వేస్తున్న బోర్ వెల్ వాహనాన్ని జూలూరుపాడు ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.పాపకొల్లు కు చెందిన ఓ రైతు ఆర్ఓఎఫ్ఆర్ (వైయస్సార్ పట్టా) భూమి లొ ప్రభుత్వ అనుమతులు లేకుండా బోర్ వేయిస్తున్నారనే నమ్మదగిన సమాచారంతో ఫారెస్ట్ సెక్షన్ అధికారి వి మల్లయ్య,బీట్ అధికారి కె విజయలక్ష్మి వెళ్లి బోర్ వెల్ వాహనాన్ని అదుపులోకి తీసుకొని జూలూరుపాడు ఫారెస్ట్ కార్యాలయానికి తరలించి, బోర్ వెల్ వాహన యజమాని పై కేసు నమోదు చేసి, రూ 20 వేలను జరిమానా విధించినట్టు సెక్షన్ అధికారి మల్లయ్య తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22, ఏప్రిల్ 2025

# ఈనెల 23న ఇల్లందులో ప్రకృతి,ఆరోగ్య మహాసభలు

## ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య



**ఇల్లందు సూర్య (మేజర్‌న్యూస్)-** ఈనెల 23న ప్రకృతి ఆరోగ్య మహాసభలు, సిద్ధార్థ ఆరోగ్య దీక్షలు స్థానిక పాత బస్టాండ్ అయితా వారి ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఆర్ ఆక్యు పంక్షర్ ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఇల్లందు నిర్వాహకులు లింగాల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరవుతారని, ప్రముఖ ప్రకృతి కవి కాళోజీ అవార్డు గ్రహీత జి.జయరాజు ప్రధాన వక్తగా వ్యవహరిస్తారన్నారు. అదేవిధంగా విశిష్ట అతిథులుగా ఇల్లందు డిఎస్పి చంద్రభాను, ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సత్యనారాయణ, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్, హనుమకొండ సీనియర్ తెరపిస్ట్ డాక్టర్ టి అనిల్, హైదరాబాద్ పరంపర వైద్యులు సింహాచలం లక్ష్మణ స్వామి, అదేవిధంగా గౌరవ అతిథులుగా డాక్టర్ సుధాకర్,డాక్టర్ రవికుమార్ ,సిడిపిఓ ఐసిడిఎస్ జె అరుణ, ప్రముఖ నేచురోపతి అక్యు అక్షర్ హెచ్ ఆర్‌టి వెంకన్న, ప్రముఖ నేచురోపతి హెచ్‌ఆర్ డాక్టర్ పిసివి స్వామి ఖమ్మం యోగ మాస్టర్ వరలక్ష్మి, యోగ హెచ్‌ఆర్ రవికుమార్ , ప్రకృతి ప్రేమికులు మొక్కల వెంకటయ్య, మొక్కల రాజశేఖర్, ప్రముఖ దంత వైద్యులు పసుమర్తి సాయి చరిష్మా, ప్రముఖ వ్యాపారవేత్త జుగుల్ కిషోర్ ఖండేల్వాల్, పారా లీగల్ వారి ఇంటర్ సతీష్ ఖండేల్వాల్, ప్రముఖ కవి కొమ్మిర వెంకన్న ,ప్రముఖ గాయకులు బండ వెంకన్న,సీనియర్ జర్నలిస్ట్ బొమ్మెర ముత్యం, కరాటే మాస్టర్ క్లింట్ రోచ్ , ప్రకృతి అభిమాని బి దేవేంద్ర , ప్రదం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ తాటి మల్లయ్య, టీవీ 999 మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస చారి, ప్రకృతి అభిమాని దాట్ల వెంకటేశ్వరరావు,ప్రభుత్వ ఉపాధ్యాయులు కే సుందర్ రావు తదితరులు హాజరవుతారని వారు తెలిపారు.

**ఆహారపు అలవాట్లే మానవాళిని నష్టపరుస్తున్నాయి... ఎల్ వెంకన్న**

నేటి రోజుల్లో మానవాళిని అనేక రుగ్మతలకు గురిచేస్తున్న ఆహారపు అలవాట్లను ప్రతి ఒక్కరు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రకృతి ఆరోగ్య కేంద్రం ఇల్లందు హెచ్ ఆర్ లింగాల వెంకన్న అన్నారు. బిపి, షుగర్,థైరాయిడ్ ,క్యాన్సర్ మొదలుకొని నడుము నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, స్త్రీల హార్మోన్ ఇన్ బ్యాలెన్స్, సైనసైడ్ ,అల్సర్ ,కిడ్నీ ,లివర్ ఫెయిల్యూర్ వీటన్నింటికీ మన ఆహారపు అలవాట్లే ప్రధాన కారణమని వెంకన్న అన్నారు. అంతేకాకుండా ప్రకృతి నియమాలు తలకిందులు అయ్యాయని,అడవులు నశించిపోయాయని, మరోవైపు కల్తీ వస్తువులు రాజ్య మేలుతున్నాయని ఎంకన్న ఆవేదన చెందారు. ఈ నేపథ్యంలో సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మించేందుకు గొప్ప డైడ్స్ తో ముందుకు వస్తున్నదని, రాష్ట్రవ్యాప్తంగా ప్రకృతి ఆరోగ్యంపై సభలు నిర్వహించాలని చేసిన నిర్ణయం మేరకు ఇల్లందులో ప్రకృతి ఆరోగ్య సభలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలకు ఆరోగ్య అభిలాషలు, ప్రకృతి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వెంకన్న కోరారు.

# హిందువులపై జరుగుతున్న దాడులకు ఖండన



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్) -** పశ్చిమబెంగాల్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను విశ్వహిందు పరిషత్ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సోమవారం అశ్వారావుపేట ప్రఖండ ఆధ్వర్యంలో హిందువులపై జరుగుతున్న దాడులను నిరశిస్తూ స్థానిక తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేశ పార్లమెంట్‌లో రాజ్యాంగ బద్ధంగా పెడుతున్న చట్టాల పేరుతో పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. పశ్చిమబెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని, దేవాలయాలను కాపాడాలని, హిందువులను కాపాడాలని కోరారు. పశ్చిమబెంగాల్ మమత బెనర్జీ ప్రభుత్వంలో హిందువులపై హింస పెరుగుతుందని, జాతీయ భద్రత ముప్ప ఏర్పడుతుందని వీటిని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్, ప్రఖండ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి క్రీడా శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి : ఎం.పరంధామ రెడ్డి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) –** రాష్ట్ర క్రీడా శాఖ, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా క్రీడా శాఖ 2025 సంవత్సరం కి గాను వేసవి క్రీడా శిక్షణ శిభిరలను మే 1 నుంచి మే 31వ తేది వరకు నిర్వహించాబోతుంది. దీనిలో భాగంగా సోమవారం జిల్లా కల్లెక్టర్ కార్యాలయం లోని మీటింగ్ హాల్ లో వేసవి క్రీడ శిక్షణ శిభిరాలు నిర్వహించే కోచ్ లతో జిల్లా యువజన, క్రీడల అధికారి యం.పరంధామ రెడ్డి సమావేశం నిర్వహించి క్యాంపు నిర్వహణ, తీసుకోవలసిన జాగ్రతలు వివరించారు. ఈ సమావేశంలో సుమారు 25 క్యాంపు ఇంచార్జిలు పాల్గొన్నారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 30 వేసవి క్రీడ శిభిరలను మంజూరు చేయటం జరిగింది. ప్రతి ఏడాది ఈ సంఖ్య 10 కి మాత్రమే పరిమితమై ఉండేది కానీ ఈ ఏడాది వాటి సంఖ్య 30 కి పెంచటం జరిగింది. ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులో 14సం లోపు ఉన్న బాలబాలికలకు వివిధ క్రీడల పట్ల శిక్షణ కలిపించి, క్రీడల పట్ల వారికీ అవగహన, ఫిసికల్ స్ట్రెంగ్ ఇంప్రూవ్ అయ్యే విధంగా క్యాంపు ఇంచార్జెస్ ద్వారా వారికీ శిక్షణ కలిపించటం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు ఈ క్యాంపు నందు పాల్గొని క్రీడల పట్ల అవగహన పెంచుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరారు.

# పీసా చట్టం అమలు ద్వారానే ఆదివాసీల అభివృద్ధి - దుగ్గి కృష్ణ






**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్‌న్యూస్) –** ఏజెన్సీలో గిరిజన ఆదివాసీల అభ్యున్నతి కోసం ఆ ప్రాంతాల అభివృద్ధి కోసం తీసుకవచ్చిన పీసా చట్టాన్ని అమలు చేయడంలో పారదర్శకత లోపిస్తుందని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వనరులు గ్రామ సభల అనుమతి లేకుండా తరలి పోతున్న గాని చట్టాన్ని అమలు చేయడంలో ప్రజాప్రతినిధులకు, అధికారులకు చిత్తశుద్ధి లేదని పీసా చట్టంను అమలు అయ్యే విధంగా ఆదివాసీలు అవగాహనతో కలిసి కట్టుగా నిలబడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజిఎస్) రాష్ట్ర నాయకులు దుగ్గి కృష్ణ పిలుపునిచ్చారు.ఇల్లందు మండలం పూబెల్లి గ్రామంలో పీసా చట్టం పై అవగాహన సభ ను ఏర్పాటు చేశారు.ఈ సభకు ముందుగా గ్రామంలో తెల్లరాయి నిక్షేపాలను సంఘం నాయకులు పరిశీలించారు.అనంతరం జరిగిన సభను ఉద్దేశించి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతాలైన గిరిజన ప్రాంతాల్లో పెసా చట్టం అమలకు నోచుకోకపోవడం ఆ ప్రాంతాల్లో ఉన్న ఖనిజ నిక్షేపాల పై కార్పొరేట్ కంపెనీల కళ్ళు పడ్డాయాని గిరిజనుల ఓట్లతో గెలిచిన పాలకులు మాత్రం గిరిజనుల పక్షం నిలబడకుండా స్వలాభలకోసం కంపెనీల వైపు నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టాలు ఉన్నోళకు చుట్టాలుగా మారుతున్నాయని ఏజెన్సీ చట్టాలపైన గిరిజనులు అవగాహనా కల్గి ఉండాలని పిలుపునిచ్చారు.ఆదివాసీ పోరాట యోధుడు కొమరం భీమ్ పిలుపును ఆదర్శంగా తీసుకోని జల్, జంగిల్, జమిన్ హమారా నినాదాన్ని కాపాడుకుంటూ ఆదివాసీ హక్కులు, చట్టాల రక్షణకు ఉద్యమించాలని కోరారు. ఏజెన్సీలో పెసా, అటవీ హక్కుల చట్టలతో పాటు ఏజెన్సీ హక్కులను చట్టాలను ఉన్నది ఉన్నట్లుగా అమలు చేయాలనీ లేని పక్షంలో అమలు అయ్యే వరకు వెనకడుగు వెయ్యొదన్నారు.పూబెల్లి ప్రాంతంలో ఉన్న తెల్లరాయి నిక్షేపాలను పీసా గ్రామ సభ ద్వారా స్థానిక ఆదివాసీలకు హక్కు కల్పిస్తూ ప్రభుత్వంమే వెలికి తీసి స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలనీ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ సభలో వ్యవసాయ కార్మికు సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఆలేటి కిరణ్, ఆదివాసీ నాయకులు వజ్జా సురేష్, కొడెం బోస్, గ్రామ పెద్దలు మూతి ముత్యాలు, చీమల బక్కయ్య, మూతి రాజశేఖర్, కల్తీ శంకరయ్య, కల్తీ బుచ్చయ్య, బొల్లి చంద్రాయ్య, గ్రామ పెద్దలు,ఆదివాసీ మహిళలు, యువత పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

### ఎండ తీవ్రతకు మరణించిన కూలీలకు రూ 10 లక్షల ప్రమాద బీమా చెల్లించాలి

### ఉపాధి కూలీలకు రోజు కూలి రూ 500 లు చెల్లించాలి

### జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు డిమాండ్



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** గత రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిస్తుందన్నారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపచేసి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించి వ్యవసాయ కూలీలకు రోజు కూలి రూ 500లు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలు గత రెండు నెలలుగా పని చేసినప్పటికీ ప్రభుత్వం ఉపాధి బిల్లులు చెల్లించకపోవడంతో కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉపాధి కూలీలు ఎర్రని ఎండలు పనిచేస్తున్నారని కనీసం వారికి మౌలిక సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఉపాధి హామీ పని ప్రదేశాలలో టెంటు,మెడికల్ కిట్టు, త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు, సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పార, గడ్డపార,తట్ట ప్రభుత్వమే పంపిణీ చేయాలని, వారం,వారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రతకు మరణించిన ఉపాధి హామీ కూలీలకు రూ 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మాలోతు రావూజా,భూక్యా సామిని,పులి వెంకటేశ్వర్లు,ఓరుగంటి నరేష్,కర్రీ కృష్ణయ్య, పాల్గొన్నారు.

# కల్వకుంట్ల కవితకు మాజీ మంత్రి వనమా నాయకత్వంలో ఘన స్వాగతం పలికిన వనమా రాఘవ





50 కార్లులో వందలాదిగా భద్రాచలం చేరుకున్న బిఆర్ఎస్ శ్రేణులు


**రాఘవ...మాజీ మంత్రి వర్మ ఎలా ఉన్నారంటూ అడిగిన కవిత**

**కొత్తగూడెం, సూర్య (మేజర్మా న్యూస్)-** మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు నాయకత్వంలో ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం సుమారు 50 కార్లలో వందలాది నాయకులు,కార్యకర్తలు వనమా రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో భద్రాచలంకు తరలి వెళ్లారు.జై తెలంగాణ జై జాగృతి జై కవితక్క జై వనమా అంటూ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.పెద్దాయన వనమా ఎలా ఉన్నారు అంటూ కల్వకుంట్ల కవిత పలుకరించారు. కల్వకుంట్ల కవితను రాములవారి శాలువాతో మాజీ మంత్రి వ నమా వెంకటేశ్వరరావు సత్కరించారు.భద్రాచల శ్రీ సీతారాముల వారి ప్రతిమను కవితకు బహుకరించిన రాఘవేంద్రరావు ఘనంగా స్వాగతం పలికారు.వనమా వెంట వచ్చిన కొత్తగూడెం నియోజవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలను, ఉద్యమకారులను కల్వకుంట్ల కవిత ప్రేమతో పలకరించారు.

# శ్రీ శక్తి భవనానికి బీటలు

**భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది**

**జరగరాని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు**







**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 2013లో చంద్రుగొండ మండల కేంద్రంలో నిర్మించిన శ్రీ శక్తి భవనం(గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) కార్యాలయం బీటలు భారీ ప్రమాదకరంగా మారింది. ఈ శ్రీ శక్తి భవనాన్ని 2013లో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ 25 లక్షలతో ఈ భవనాన్ని నిర్మించారు. కాంట్రాక్ట్ దక్కించుకున్న గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో 12 సంవత్సరాలకే బిల్డింగ్ పూర్తిగా దెబ్బతినడంతో పాటు గోడలు బీటలు వారి కూలిపోయే స్థితిలోకి వెళ్ళింది. దీంతో కార్యాలయంలో పనిచేసే సిబ్బంది నిరంతరం ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని తమ విధులను నిర్వహిస్తున్నారు. ఎప్పుడు బిల్డింగ్ కూలిపోయి ప్రాణాలు పోతాయేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఈ కార్యాలయానికి నిత్యం వందల మంది డ్వాక్రా మహిళలు వస్తు వెళ్తుంటారు. ఆ సమయంలో జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే దానికి బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పూర్తిగా ధ్వంసం అయిన బిల్డింగ్ ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# పోప్ మృతి ప్రపంచ క్రైస్తవ్యానికి తీరనిలోటు

**ఆర్సిఎం విచారణ గురువు కూరపాటి యాకోబు, జ్యోతిర్మయి యానిమేటర్ ప్రభాకర్**





**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజానికి రోమన్ కతోలిక కమిషన్ వాటికన్ సిటీ పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ దైవ గురువు మరణం యావత్ ప్రపంచ క్రైస్తవ భక్తులకు తీరనిలోటని ఆళ్లపల్లి మండల ఆర్సిఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు, డిఎస్ఎస్ సిస్టర్స్ మీరు శాంతాల్ దామరిస్ మహిత, జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సిఎం మేత్రాణులు మోస్ట్ రెవరెండ్, బిషప్ తండ్రి సగిలి ప్రకాష్ ఆదేశాల మేరకు వారు మాట్లాడుతూ ప్రేమ, కరుణ, జాలి, సహనం, ఓర్పు, దయగుణం, సేవా తత్వంతో మంచి మార్గాలను బోధిస్తూ, పేదల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, శాంతి స్థాపన, అంతర్ధార్మిక సామరస్యం కోసం జగద్గురువులు పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ చేసిన కృషి అసాధారణమని, ఆయన బోధనలు స్ఫూర్తిదాయకమన్నారు. ప్రపంచంలోనే అతి సామాన్య కుటుంబంలో జన్మించి, జగద్గురువు పోప్ స్థాయికి ఎదిగిన పరిశుద్ధ ఫ్రాన్సిస్ తన నిరాడంబర విధానంతో, ప్రజలకు చేరువై, వాటికన్ సిటీని, పోప్ స్థానాన్ని సామాన్యులకు మరింత సన్నిహితం చేసిన మహోన్నత శక్తిగా వ్యక్తిగా గురువర్యులుగా ప్రపంచ పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక గురువుగా దేశ చరిత్రలో నిలిచిపోయారన్నారని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాలకు గొంతుకగా నిలిచిన పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ బోధనలు, సామాజిక సేవలు రాబోయే ముందు తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలోని క్రైస్తవ సమాజానికి మనోధైర్యాన్ని కలిగించాలని ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల క్రైస్తవ భక్తులు లార్డ్ జీసస్ భగవంతునికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నామన్నారు. పరిశుద్ధ పోప్ ఫ్రాన్సిస్ ఆధ్యాత్మిక తండ్రి ఆత్మకు శాంతి, చేకూరాలని, నిరాడంబర జీవితాన్ని ప్రజలు ఆదర్శంగా తీసుకొని, పోప్ పరిశుద్ధ ఫ్రాన్సిస్ చూపించిన సేవ మార్గాన్ని క్రైస్తవ సమాజం అనుసరించాలని ఈ సందర్భంగా కోరారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య.



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్):** అప్పులు చేసి సాగు చేసిన పంట సరైన దిగుబడి రాకపోవడంతో మనస్థాపం చెందిన ఓ రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం బావోజీతండాలో జరిగింది. టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధి బావోజీతండాకు చెందిన భూక్య లాలు (35) అనే రైతు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా వెన్ను నొప్పితో బాధపడుతున్న లాలు ఆపరేషన్ చేయించుకున్నాడు. సుమారు రూ.4 లక్షలు ఖర్చు అయింది. కాగా ఈ ఏడాది సరిగ్గా పంటలు పండకపోవడంతో అప్పుల బాధతో మనస్థాపాన్ని గురై సోమవారం ఉదయం పురుగులమందు తాగాడు. చికిత్స కోసం కొత్తగూడెం ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. లాలుకు భార్య, ఓ పాప, బాబు ఉన్నారు.

# సమిష్టి పోరాటాలతో హక్కులు సాధించుకోవాలి





**మాజీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా**

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని**

**పెన్షనర్స్ డే వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే**

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** సమిష్టి పోరాటాలతో రిటైర్డ్ ఉద్యోగస్తులు తమ హక్కులు సాధించుకోవాలని కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగస్తుల బిల్డింగ్ వద్ద ఏర్పాటుచేసిన పెన్షనర్స్ డే వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ మాజీ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పెండింగ్ డిఏలు, పిఆర్సి అమలు, వెల్నెస్ సెంటర్ల స్థాపనకు, ఆరోగ్య బీమా పథకం అమలుకు తన వంతు కృషి చేస్తానని, పెన్షనర్స్ భవనంలో మీటింగ్ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే కోటా నుంచి నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ కే . సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రభుత్వం వైద్యం చేరువ కావాలి





- ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి
- పాల్వంచ ఆస్పత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చింది
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ప్రభుత్వ ఆస్పత్రిలో రూ 1కోటి నిధులతో ఆధునిక థియేటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ దవాఖానాల్లో సకల సౌకర్యాల కల్పనకు నిరంతర కృషి చేస్తున్నట్టు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. సోమవారం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి(సిహెచ్ సి) లో రూ 1కోటి నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్థోపెడిక్, ఇ.ఎన్. టి.డెంటల్, కంటి, ఓపిడి, ఆపరేషన్ థియేటర్లను ఎమ్మెల్యే కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వ వైద్యం మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందని, విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు, పాల్వంచ తహసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ కే . సుజాత, పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సోమరాజు దొర, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, కొండా వెంకన్న, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, డీ సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మనేం వెంకన్న, నరహరి నాగేశ్వరరావు, బానోత్ రంజిత్, రవి, భూక్య విజయ్ కుమార్, వేములపల్లి రాజశేఖర్, పైడిపల్లి దుర్గా మహేష్, కుమార్ రాజు విజయ్, రాము, శాంత వర్ధన్, సుమ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు, అశ్వాపురం మండలాలలో భూభారతి అవగాహన సదస్సు





పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్.



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ కేంద్రంలో కిన్నెర కళ్యాణమండపం లో నిర్వహించిన భూ భారతి చట్టం 2025 అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ వల్ల రాష్ట్రంలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారని, ధరణి వెబ్సైట్లో ఆన్లైన్ చేయడం తప్ప భూభారతి అవగాహన సదస్సును రైతుల సమక్షంలో ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ చెప్పిన సూచనలు రైతులకి ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని భూ సంబంధిత సమస్యలతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని, భవిష్యత్తులో సమస్యలు తలెత్తి కూడదనే, ప్రభుత్వం కొత్త చట్టం తెచ్చిందన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ భూభారతి చట్టం అమల్లోకి రావడం వలన భూ సమస్యలను సత్వరమే పరిష్కారం చేయవచ్చునని తెలియజేశారు. గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ లో రైతులకు ఉన్న సమస్యలను సవరణ చేయడానికి రెవెన్యూ అధికారులకి ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని ఆయన అన్నారు. రైతులు ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని ఈ చట్టం వలన స్వస్థత పరిష్కారం ఏర్పడుతుందని, తమ భూములకు సంబంధించిన భూ చిత్రాన్ని పకడ్బందీగా నిర్వహించి భవిష్యత్తు తరాలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి రైతు దరఖాస్తు చేసుకోవలసిన అవసరం లేదని, వారికి రికార్డు పరంగా ఎటువంటి అవకతవకలు ఉంటేనే ఫిర్యాదు చేసుకోవచ్చని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ దామోదర్, మణుగూరు, అశ్వాపురంఎమ్మార్వో లు రాఘవరెడ్డి, స్వర్ణ, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 22 ఏప్రిల్ 2025

# సుధాకర్ రావు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

**-ఉపాధ్యాయులు నిరంతరం విద్యా బోధనే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు...మండల విద్యాశాఖ అధికారి జయరాజు**

**-విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీర్చిదిద్దేదే ఉపాధ్యాయులు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 21)మండలం రావోజీ తండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందిన ఊడ ుగు సుధాకర్ రావు అనిత దంపతులను మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.పేరుపల్లి స్కూల్ కాంప్లెక్స్ లో సోమవారం జరిగిన ఈ పదవి విరమణ సన్మాన మహోత్సవ వేడుకకు ముఖ్య అతిధిగా మండల విద్యాశాఖ అధికారి జి.జయరాజు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక చైతన్యం విద్యా బోధన ద్వారా మాత్రమే తెలుస్తుందని,ఉపాధ్యాయుని నిర్విరామ కృషికి వారి వద్ద నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత స్థానంలో ఉండడమే అందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు.సర్వీసు మొత్తంలో అత్యంత తక్కువ సెలవులు ఉపయోగించిన ఉపాధ్యాయుడిగా అందరి మన్ననలు పొందిన



వ్యక్తి పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు సుధాకర్ రావు అని ప్రత్యేకంగా ప్రశంసించారు.విద్యా సేవ అంటే చిట్ట చివరి క్షణం వరకు తరగతి గదిలో బోధన చేయడమేనని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు.అనంతరం సుధాకర్ రావు అనిత దంపతులను ఘనంగా శాలువాలతో సన్మానించి మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికే మార్కెట్లో దుకాణాలు కేటాయించాలి

**-మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేత**

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

సోమవారం వైరా మున్సిపల్ కార్యాలయం ముందు కూరగాయల వ్యాపారస్తులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.వీరికి వైరా బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలుపుతూ వారి న్యాయమైన డిమాండ్లు తక్షణమే తీర్చాలని వైరా మున్సిపల్ చైర్మన్ చింతా వేణుకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022లో అర్హులైన 47 మంది కూరగాయల వ్యాపారులకు స్థలాలు కేటాయిస్తామని గత ప్రభుత్వం 105 దుకాణాల సముదాయాన్ని నిర్మాణాన్ని ఏర్పాటు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతకి ఆ నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేశారు ఖమ్మం సత్తుపల్లి మధిర వంటి మున్సిపాలిటీల్లో నిర్మాణాన్ని పూర్తి చేసినప్పటికీ వైరాలో కక్షపూరిత వాతావరణ ధరణిలో నిర్మాణాన్ని అడ్డుకున్నారని తక్షణమే నిర్మాణాన్ని పూర్తి చేసి అర్హతకలిగిన వారందరికీ దుకాణాలను లాటరీ పద్ధతిఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు



అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేశారు వైరా బీఆర్ఎస్ నాయకులు వైరా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు దిశ మాజీ సభ్యులు కట్ట కృష్ణ అర్జునరావు టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి ఆధ్వర్యంలో చర్చలు నిర్వహించి అర్హులైన వారందరికీ దుకాణాలు కేటాయిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు ఈ కార్యక్రమంలో కారుకొండ బోస్ ఉయ్యూరు నాగేశ్వర రావు ఉయ్యూరు వాసు తదితర వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# లారీ కిందకు దూసుకెళ్లిన బైక్

**- త్రుటిలో తప్పిన ప్రమాదం.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



సత్తుపల్లి పట్టణంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక రింగ్ సెంటర్ లో రాజమండ్రి వైపు నుంచి పార్సిల్ లోడుతో వస్తున్న కంటెయినర్ లారీ ఖమ్మం వైపు వెళ్తుంది. స్థానిక రింగ్ సెంటర్ వద్దకు రాగానే రెడ్ సిగ్నల్ పడటాన్ని గమనించని లారీ దాటుతుంటే అదే సమయంలో ఖమ్మం వైపు నుంచి వస్తున్న బైక్ వేంసూరు రోడ్డుకు వెళుతుండగా లారీ ఢీ కొంది. ఈ ప్రమాదంలో లారీ కిందకు బైక్ దూసుకెళ్లగా హటావోటిగా ప్రక్కనే ఉన్న ప్రజలు వెళ్లి చూడగా బైక్ మాత్రం లారీ కిందకు దూసుకు వెళ్ళింది. కాని బైక్ పై ఉన్న వ్యక్తికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడం చిన్న గాయలతో బయటపడడం అదృష్టకరమని ప్రయాణికులు వబోతున్నారు .

# అగ్నికి ఆహుతైన సుబాబుల్ తోట

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండలంలోని రాయ న్నపేట గ్రామ శివారులో ఉన్న సుబాబుల్ తోట ఆదివారం అగ్నికి ఆహుతయింది. రైతు తెలిపిన వివరాల ప్రకారం రాయ న్నపేట గ్రామానికి చెందిన రైతు బొమ్మినేని హన్మంతరావుకు చెందిన సుబాబుల్ తోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. స్థానికులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. రెండున్నర ఎకరాల సుబాబుల్ తోట మంటల్లో దగ్ధమైందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు . సుమారు మూడు లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లిందని గద్గద స్వరంతో ఆవేదన వెలిబుచ్చాడు. పంట నష్టాన్ని పరిశీలించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

# రైల్వే గేటు ఇరిగింది...ట్రాఫిక్ జామైంది..



**సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 21 )ఖమ్మం –** ఇల్లందు ప్రధాన రహదారి గాంధీపురం రైల్వే గేటు సోమవారం విరిగింది.వేసిన రైల్వే గేటును తీస్తున్న క్రమంలో గేటు పోల్ విరిగటంతో గంట పాటు గేటుకు ఇరువైపుల వాహనాలు పెద్ద ఎత్తున నిలిచి పోయాయి. రైల్వే సిబ్బంది విరిగిన గేటుపోలును తొలగించిన అనంతరం గేటు నుండి వాహనాల రాక పోకలు యాధావిధిగా సాగాయాయి.

# ఘనంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్కవాడ కార్యక్రమం





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్కవాడ కార్యక్రమంను సోమవారం స్థానిక ఐకెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పోషకాహారం అంగన్వాడి లక్షణాలను తెలిపే విధంగా గీసిన చిత్రాలు ఎంతో అద్భుతంగా అందరిని ఆకట్టుకున్నాయి . పోషకాహారం గురించి తెలియజేసేలా పంటల ప్రదర్శన ఆకట్టుకుంది , అదేవిధంగా ఇందులో పాల్గొన్న గర్భిణీలకు సీమంతం జరిపి చిన్నారులకు అక్షరాభ్యాసం అన్నప్రాసన వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో .ఐకెపి ఎపిఎం రాజు ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ సూపర్వైజర్ మహాలక్ష్మి ఎంపీ ఓ కృష్ణ అంగన్వాడి టీచర్లు, ఆయాలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 673 వాహనదారులు...

**-వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు**

**-వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఏప్రియల్ 20 రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడిన 673 మందితో పాటు నిబంధనలు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్న 21 మంది మైనర్ డ్రైవర్లపై కేసులు నమోదు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోవడం, ప్రమాదాల బారిన పడడమే కాకుండా కుటుంబాలకు శిక్ష వేసిన వారు అవుతున్నారని తెలిపారు. మద్యం సేవించి వాహనాల నడుపుతూ పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యల కోసంన్యాయస్థానంలో హాజరుపరుస్తున్నామని పెర్కొన్నారు. ఇప్పటికే పలువురికి ఒక రోజు చొప్పున జైలు శిక్ష/ జరిమానా విధించడం జరిగిందన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా శని, ఆది వారాలలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో అయా రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హజరుపరచగా గౌరవ న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుయని,మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని సూచించారు.

# యువతకు ఉపాధి కల్పన కోసం మూడంచెల వ్యూహం

**-100కు పైగా కంపెనీలలో 5 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్ మేళా నిర్వహణ**
**-త్వరలో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనకు కసరత్తు**
**-9 వేల కోట్ల రూపాయలతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం**
**-యువత మత్తు పదార్థాలు, సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండాలి**
**-మధిర రెడ్డి గార్డెన్స్ లో నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం**






ఖమ్మం,బ్యూరో /మధిర, సూర్య మేజర్ న్యూస్: కోరి తెచ్చుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో యువతకు ఉపాధి కల్పన కోసం ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. 5 వేల మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో మధిర పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ లో సోమవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ మేళాలో 100కు పైగా కంపెనీలు పాల్గొని, 5 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగిందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా పాలకులు యువత ను నిర్లక్ష్యం చేశారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని విమర్శించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం మూడంచెల వ్యూహం అమలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా మొదట పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేసి జాబ్ కేలండర్ విడుదల చేసామని, మొదటి దశలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, త్వరలోనే మరో 30 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని ఆయన తెలిపారు. రెండవ దశలో ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న గ్లోబలైజేషన్ లో భాగంగా వస్తున్న మార్పులను అలవర్చుకొని బహుళ జాతుల సంస్థలకు రాష్ట్రంలో అవసరమైన వనరులు కల్పించి భారీ ఎత్తున పెట్టుబడులు, వీటి ద్వారా యువతకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు సాధిస్తున్నామన్నారు. మూడవ దశలో ఉపాధిని ప్రోత్సహించేందుకు 9 వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యువతకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు స్వయం ఉపాధి కోసం ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించామన్నారు. చదువు పూర్తి చేసుకున్న వారు ఖాళీగా ఉండకుండా, సొంత ఆదాయంతో ముందడుగు వేసేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని, ఇక్కడ ఉద్యోగం పొందిన వారు ఇక్కడితోనే ఆగిపోకుండా ఇది మొదటి మెట్టుగా భావించి వచ్చిన జీతంతో వారి జీవితంలో పెట్టుకున్న గొప్ప లక్ష్యాలను సాధించాలని సూచించారు. నేడు మధిర పట్టణంలో నిర్వహించే జాబ్ మేళా ద్వారా ఒకే రోజు 5 వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. యువత రాష్ట్రానికి గొప్ప వనరు అని, రాష్ట్ర జిడిపి పెరుగుదలకు, కుటుంబ బాగు కోసం, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. ఖాళీగా ఉండే యువత సంఘ విద్రోహ శక్తులకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని, చివరి వయసులో తల్లిదండ్రులను బాధపడకుండా చూసుకోవాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు జాబ్ మేళాలు ఉపయోగపడతాయని అన్నారు. రాష్ట్రంలోని యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ గా అప్ గ్రేడ్ చేసిందని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించాలనే ఆలోచనతో 60 యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి ఒకేసారి 11 వేల 600 కోట్ల నిధులను కేటాయించిందని, ఈ పాఠశాలల ద్వారా నాలుగో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అప్ గ్రేడ్ చేసి అన్ని వసతులు కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జీవితంలో విజయం సాధించేందుకు మనపై నమ్మకం ఉండడం చాలా ముఖ్యమని, చిన్న ఉద్యోగమైన మనం చేరితే మనలో విశ్వాసం పెరుగుతుందని, ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది తోడ్పాటు అందిస్తుందని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్ మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని ఆమె తెలిపారు. మెగా జాబ్ మేళా నిర్వహణలో సహకరించిన డిప్యూటీ సీఎంకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో సింగరేణి జనరల్ మేనేజర్ సాలీం రాజు, వివిధ కంపెనీల ప్రతినిధులు, యువత, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం....

**-ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి**
**-భూ భారతి చట్టంపై రెడ్డిపల్లిలోని అమ్మ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఖమ్మం ఎంపీ**





**సూర్య బ్యూరో,/ ఖమ్మం రూరల్ న్యూస్ ఏప్రిల్ -21:** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వెబ్ సైట్ లో పరిష్కారం లేకుండా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అవకాశం కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘు రాంరెడ్డి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డి పల్లిలోని అమ్మ ఫంక్షన్ హాలులో సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవ గాహన సదస్సులో ఖమ్మం ఎంపీ, జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ గత ప్రభు త్వం ప్రవేశపెట్టిన ధరణిలో భూ సమస్యలు పరిష్కారం కాక, కొత్త సమస్యలు ఏర్పడ్డాయని, అటువంటి సందర్భంలో భూ సమస్యల పరిష్కారం సజావుగా పరిష్కరించుకు నేందుకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని అన్నారు. మాధాపురంలో తాత గారి నుండి తమకు 40 ఎకరాల భూమి ఉండేదని, ధరణిలో వేరే పేర్ల మీద భూమి వస్తే పరిష్కారం కోసం కోర్టుకు వెళ్ళాల్సి వచ్చిందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, లాయర్లు, వ్యవసాయదారులతో చర్చించి భూ భారతి చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. సాదా బైనామా పరిష్కారం, రికార్డులో తప్పుల సవరణ, దేవాదాయ భూముల పరిష్కారం, సర్వే మ్యాప్ తయారీ, భూ హక్కుల రికార్డు పరిష్కారం చూపించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎటువంటి తొందర లేకుండా బాగా చర్చించి చట్టం తీసుకొని వచ్చారని, భూ భారతి చట్టంపై ప్రజలు అవగాహన పెంచు కోవాలని ఎంపి సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ భూ సమస్యలలో చాలా వరకు పరిష్కార మార్గాలను భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని అన్నారు. మ్యుటేషన్, ఓఆర్సిస్, ఇనాం భూములకు, భూ టైటిల్స్ సంబం ధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసు కోవాలని అన్నారు. ప్రజలు అందించిన దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యునల్ లో అప్పీల్ చేసుకోవచ్చని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. ఆర్.ఎస్.ఆర్. ఎక్సెస్ సమస్యల పరిష్కారం కోసం పైలెట్ ప్రాజెక్టు క్రింద రాష్ట్రంలో 4 మండలాల్లో సర్వే జరుగుతుందని, మన జిల్లాలో నేలకొండపల్లి మండలంలో ఇది అమలు అవుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై ఇంకా ఏమైనా సూచ నలు, సలహాలు ఉంటే అందించాలని, ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టం రూల్స్ తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్ట లో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబం ధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాల ని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కరపత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి పుల్లయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్

**-స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి ప్రభుత్వ ఉపాధ్యాయులు వరక రామారావు**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 20 :** పట్టణంలోని స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయాన్ని ఆదివారం జి యస్ టి సూపర్ అటెండెంట్ హైదరా బాద్ వారు కిరణ కుమారి ఆమె సందర్శించారు అనం తరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పేద, వృద్ధ, ఒంటరి మహి ళలు కు నిరుపేద విద్యార్థుల కు ఆర్థిక చేయూత ను, సేవా కార్యక్రమాల గురించి ప్రతినిధి వరక రామారావు ను క్షుణ్ణంగా అడిగి తెలుసు కున్నారు అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయులు వరక రామారావు ని స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ ఉయ్యూరి వెంక టేశ్వరి లు అభినం దించారు అందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల తల్లి దండ్రులు, పాల్గొని ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి సన్మాన పత్రం బహుకరించడం జరిగింది. అనంతరం క్రీడల్లో రాణిస్తున్న చిన్నారి సాత్వికకు కిరణ కుమారి రూ,15,000 వేల రూపాయలు చెక్ ను విద్యార్థిని కి అందిం చారు. విద్యార్థిని తల్లిదండ్రులు స్ఫూర్తి ఫౌండేషన్ దాతలను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరక రామారావు, ఫౌండేషన్ వాలంటీర్లు బాబుం ఊవు రామ కృష్ణ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22 ఏప్రిల్ 2025

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి...

**– జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మ శ్రీ**

**–ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా రెవెన్యూ అధికారిణి**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి, డిఆర్డీవో సన్యాసయ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం వెంకటగిరి గ్రామస్థులు డి. వీర నారాయణ, తనకు నీటి పారుదల శాఖ నందు ఉద్యోగంలోకి తీసుకోవాలని ఆర్డరు ఇచ్చారని, హై కోర్టు ఆర్డర్ ప్రకారం తనకు ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని డిఆర్వో ఆదేశించారు.ఖమ్మం నగరానికి చెందిన ఎం. హరి శ్రావణ్ కుమార్ 2016 లో డిగ్రీ పూర్తి చేసుకున్నానని, తనకు సదరం సర్టిఫికెట్ ఉందని, తనకు రేషన్ షాపు డీలర్ షిప్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.డి.ఓ/ డి.ఎస్.ఓ లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



వైరా మండలం గొల్లపూడి అనాధ వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ చార్టర్ నెంబర్ లయన్ చింత నిప్పు వెంకటేశ్వరరావుతండ్రి కీర్తిశేషులు చింత నిప్పు శంకరయ్య వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు మాట్లాడుతూ సమాజంలో వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను గౌరవించాలని వృద్ధాశ్రమంలో వారికి సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వైద్య సౌకర్యం కూడా అందించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ శంకరయ్య కుమారుడు చింత నిప్పు కోటేశ్వరరావు లయన్స్ సభ్యులు ఏలూరు వెంకటేశ్వరరావు మేడూరు శ్రీనివాసరావు ఊరుకొండ వెంకటేశ్వరరావు కే నరసింహ రావు మేడూరు రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

# చింతకాని మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించండి....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**



మధిర నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా నాగులవంచ గ్రామంలో ప్రజా సమస్యలు తెలుసుకునే క్రమంలో చింతకాని మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ నాయకులు గడ్డం కోటేశ్వరరావు బట్టి విక్రమార్కుని కలిసి చింతకాని నుంచి ఖమ్మం ఆర్టీసీ బస్సు గత ఐదు సంవత్సరముల నుంచి రావడం లేదు పేద ప్రజలు అధిక చార్జీలను ఇస్తూ ఆటోల మీద ప్రయాణం చేస్తున్నారనీ రవాణా శాఖ అధికారులు ప్రజాప్రతినిధులకు ఎన్ని మార్లు విన్నవించుకున్న సమస్యను పరిష్కరించలేకపోయారని ప్రయాణికుల సౌకర్యార్థం తక్షణమే ఖమ్మం నుంచి చింతకాని ఆర్టీసీ బస్సు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# భూ భారతి హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం....

**–ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ**

**–భూ భారతి చట్టంపై ఖమ్మం అర్బన్ మండలం డిపిఆర్సీ భవనంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న నగర మేయర్**







**ఖమ్మం (సూర్య బ్యూరో):** భూ సమస్యల పరిష్కారానికి, భూ హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రవేశ పెట్టిందని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. స్థానిక డిపిఆర్సీ భవనంలో ఖమ్మం అర్బన్ మండలానికి సంబంధించి సోమవారం భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో నగర మేయర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భూ భారతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భూ హక్కుల రికార్డు సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సవరణ, సాదా బైనామా సమస్యల పరిష్కారం వంటి అవకాశాలు భూ భారతి చట్టంలో ఉన్నాయని, అధికారులు అందించిన ఆర్డర్ పై ఫిర్యాదు ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఉందని అన్నారు.గతంలో ధరణి వ్యవస్థలో ఏవైనా సవరణలు చేయాలంటే రెవెన్యూ అధికారులకు అవకాశం లేదని, కలెక్టర్ కు మాత్రమే అధికారం ఉండేదని, భూ భారతి చట్టం ద్వారా ఇప్పుడు ఇరువురు సవరణ చేయుటకు అవకాశం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, భూ భారతి చట్టం రూల్స్ ఏప్రిల్ 14, 2025 న తీసుకురావడం జరిగిందని, ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని, భూ హక్కులకు సంబంధించి ఫిర్యాదులు ఏవైనా ఉంటే మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.భూ భారతి చట్టం తీసుకొని రావడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చాలా మందితో చర్చించి, డ్రాఫ్ట్ బిల్లుపై ప్రజల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత తుది భూ భారతి చట్టం కార్య రూపం దాల్చిందని అన్నారు. ప్రతి మండలంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని, చట్టంపై వచ్చే సందేహాలు, సూచనలు ప్రభుత్వానికి అందిస్తామని అన్నారు. ప్రజల సౌకర్యం కోసం అవసరమైన మార్పులను తీసుకొని వస్తామని అన్నారు. భూ భారతి చట్టం అమలులో వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు ముందస్తుగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద అమలు చేస్తున్నామని తెలిపారు. మన జిల్లా నేలకొండపల్లి మండలంలో పైలట్ ప్రాజెక్ట్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయని అన్నారు. భూ హక్కుల నిర్వహణ చాలా కీలకమైన అంశమని అన్నారు.భూ భారతి – కొత్త ఆర్ఓఆర్ చట్టం కీలక అంశాలు, చట్ట ప్రత్యేకతలు, పొందుపర్చబడిన ప్రయోజనాల గురించి అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. చట్టంపై రైతులు అడిగిన సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కె. వెంకటేశ్వర రావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవి కుమార్, ఆర్ఐ లు వహీద్, సాయి నరేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని-ముదిగొండ మండలాల అభివృద్ధి పథంలో మరో మైలురాయి

**–త్వరలో ముదిగొండ, చింతకాని మండలాలను కలిపి నూతన చింతకాని వ్యవసాయ మార్కెట్ నిర్మాణం. (చింతకాని ఏ ఎమ్ సి),–పందిళ్ళపల్లి,మత్కేపల్లి, జగనాథపురం గ్రామాలకు మార్కెట్ రూపంలో మహర్దశ..!**

**చింతకాని సూర్య మెజర్ న్యూస్:–**





చింతకాని, ముదిగొండ మండలాల అభివృద్ధి పథంలో మరో కీలక దశకు చేరుకుంది. చింతకాని,ముదిగొండ మండల పరిధిలో నూతన వ్యవసాయ ఏర్పాటు చేయడానికి మార్కెట్ స్థలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ స్థలాన్ని ఎంపిక చేయడం, అభివృద్ధి ప్రాధాన్యతకు నిదర్శనం. ఈ నేపథ్యంలో, మత్కేపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలో గల సర్వే నెంబర్: 41 లో ఉన్న ప్రభుత్వ భూమిని మార్కెట్ నిర్మాణం కోసం ఎంపిక చేయడాన్ని స్థానిక ప్రజలు ఆనందంతో స్వాగతించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు సహకారంతో ఈ కల సాధ్యమైంది అనుకోవచ్చు. చింతకాని ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు ఈ అంశంపై భట్టి విక్రమార్కతో ప్రత్యేకంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణపై మార్గదర్శకాలను రూపొందించారు,భవన నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధుల కేటాయింపు కొరకు ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.మార్కెట్ ఏర్పాటు ద్వారా స్థానిక రైతులకు మంచి ధరలు, వేగవంతమైన వ్యాపార లావాదేవీలు, గ్రామల అభివృద్ధికి బలమైన తోడ్పాటుగా నిలవనుంది.ఈ మార్కెట్ స్థల ఏర్పాటుతో స్థానిక మండలాల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మార్కెట్ నిర్వహణ, సరఫరా వ్యవస్థలు, రవాణా, సేవల రంగాల్లో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఇది ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది.ఈ నిర్ణయంపై చింతకాని మరియు ముదిగొండ మండలాల ప్రజలు మరియు రైతులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు. ఇది మండలాల అభివృద్ధిలో మరో మైలురాయిగా నిలిచి, భవిష్యత్లో రెండు మండలాల ప్రగతికి మార్గం కానుందని రెండు మండలాల ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:–**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు బట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మండల పరిధిలోని రాఘవపురం గ్రామానికి చెందిన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు అందజేశారు. లబ్ధిదారులు వివరాలు మామిళ్ళపల్లి రాజేష్ కు 57 500, దొబ్బల సరస్వతి భర్త నాగేశ్వరరావు కు 42 500, దొబ్బల సతీష్ కు 30000 చెక్కులను ఈరోజు అందజేశారు, ఈ సందర్భంగా మల్లు బట్టి విక్రమార్క కి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన గోపి, పెంట్యాల అప్పారావు, గ్రామ పెద్దలు కొల్లి గోవిందరావు, వడ్డే శ్రీనివాసరావు, అబ్బూరి మహేష్, వడ్డే వీర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన సీఐ సతీష్, విలేకరి గోపి

**-విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి వై రమేష్.**



మణుగూరు సూర్య మేజర్ న్యూస్)-

మణుగూరు పోలీస్ స్టేషన్ పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పోలీసు శాఖకు చెందిన సబ్ ఇన్స్పెక్టర్, ఓ న్యూస్ ఛానల్ విలేకరి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అవినీతి నిరోధక శాఖ డి.ఎస్.పి వై రమేష్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు... మణుగూరు మండలంలో ఓభూ వివాదంలో రూ 4 లక్షలు సి ఐ సతీష్ డిమాండ్ చేయగా, మధ్యవర్తి గా వ్యవహరిస్తున్న గోపి నుండి రూ 1 లక్షలను స్వాధీనం చేసుకొని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పట్టణ సమీపంలో గుట్ట మల్లారంలో ఓ భూ సమస్య వివాదంలో ఇద్దరు వ్యక్తులు ప్రభుత్వ భూమి కబ్జా చేశారు. ఆ విషయంపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు ఏడుగురుపై కేసు నమోదు చేసిన సీఐ ప్రభుత్వ భూమిని అమ్మిన బేతంచెర్ల, వెంకటేశ్వర్లు, కూరాకుల శ్రీనివాస్ రావు పై ప్రభుత్వ భూమిని అమ్మినందుకు కేసు నమోదు చేస్తానని బెదిరించడంతో, మధ్యవర్తి గోపిని వారు ఆశ్రయించగా సిఐ కేసు నమోదు చేయకుండా ఉండడానికి రూ 4 లక్షలు డిమాండ్ చేసినట్లు వివరించారు. లంచం మొత్తాన్ని దశలవారీగా చెల్లించేందుకు ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో మొదటి విడతగా లక్ష రూపాయల నగదును సోమవారం బాధితులు పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా సిఐ అందుబాటులో లేకపోవడంతో మధ్యవర్తి గోపి లక్ష రూపాయలను తనకు ఇవ్వమన్నట్లుగా తెలియజేశాడు. నగదు ఇచ్చిన వెంటనే ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని మధ్యవర్తి గోపి, సీఐ సతీష్ ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరిద్దరినీ అరెస్ట్ చేసి వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# మానవత్వం చాటిన కొమ్మిన్ని శోభన్ బాబు

**-రూ 2తులాల బంగారు గొలుసు పోగొట్టుకున్న మహిళ**

**-ఎస్సై రవి సమక్షంలో బాధితురాలికి అందచేసిన శోభన్ బాబు**



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -

మండలం కేంద్రం కొత్తగూడెం వైపు వెళ్లే బస్టాండ్ సెంటర్ వద్ద రెండు తులాల బంగారు నల్లపూసల గొలుసు(సుమారు రూ 2 లక్షల విలువ) పోగొట్టుకున్న మహిళకు కొమ్మిన్ని శోభన్ బాబు జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి సమక్షంలో అందజేసి మానవత్వం చాటు కున్నాడు. మహిళ మాట్లాడుతూ సూరారం గ్రామానికి చెందిన తను కూతురుతో కలిసి కొత్తగూడెం వెళ్లేందుకు జూలూరుపాడు లోని బస్టాండ్ వద్ద బస్సు కోసం నిరీక్షిస్తున్న క్రమంలో తన మెడలోని రెండు తులాల బంగారు నల్లపూసల గొలుసు జారి కింద పడిపోయిం దని తెలిపింది. గొలుసు మెడలో కనిపించక పోవడంతో ఆ ప్రాం తంలో వెతకడం చేసారు. ఈ క్రమంలో మండలంలోని అన్నారు గ్రామానికి చెం దిన కొమ్మిన్ని శోభన్ బాబు కు బంగారపు నల్లపూసల గొలుసు దొరకడంతో జూలూ రుపాడు ఎస్సై బాదావత్ రవి సమక్షంలో మహిళలకు అందచేసారు.

రూ 2 లక్షలు విలువ చేసే నల్లపూసల గొలుసు ను మహిళకు అప్పగించి మానవత్వం చాటు కున్న శోభన్ బాబును ఎస్సై రవి,మండల ప్రజలు అభినందించారు .ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దయానంద్ పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా బైక్ దొంగలు అరెస్ట్

**-అరెస్టు చేసిన వియం బంజర పోలీసులు.**

**- పోలీసు అదుపులో ఇద్దరు నిందితులు**

**- 18 ద్విచక్ర వాహనాలు రికవరీ**

**- మీడియా సమావేశంలో ఏసీపీ రఘు**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....

ద్విచక్ర వాహనాలను దొంగిలించి విక్రయించే అంతర్ జిల్లా కేటుగాళ్ల ఆట కట్టించారు వివిం బంజర్ పోలీసులు. అనుమానంతో ఇద్దరు వ్యక్తులను విచారించగా తీగలాగితే డొంక కదిలినట్లు బైక్ దొంగతనాల వ్యవహారం బట్టబయలయింది. అనుమానిత ఇద్దరు వ్యక్తులు దమ్మపేటకు చెందిన మక్కెళ్ళ నాగరాజు, సత్తుపల్లి మండలం తుమ్మూరు గ్రామానికి చెందిన చల్లా శివ ప్రసాద్ అనే ఇద్దరు బైక్ దొంగలుగా గుర్తించి వివిం బంజర్ ఎస్ ఐ కె. వెంకటేష్ అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి 18 ద్విచక్ర వాహనాల వివరాలు సేకరించి స్వాధీనం చేసుకున్నారు. కల్లూరు ఏసీపీ రఘు సోమవారం వియం బంజర్ పోలీస్ స్టేషన్ లో సీఐ ముత్తిలింగం, ఎస్ ఐ కె వెంకటేష్ లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇద్దరు నిందుతులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎసిపి రఘు మీడియాకు వివరిస్తూ... ఈనెల 20వ తేదీ ఆదివారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎస్సై కె వెంకటేష్ తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఖమ్మం వైపు నుండి వివిం బంజర్ వైపు వస్తున్న మక్కెళ్ళ నాగరాజు, చెల్లా శివప్రసాద్ అని ఇద్దరు వ్యక్తులను ఆపి తనిఖీ చేయగా తమ వాహనాల పత్రాల వివరాలు తెలపడంలో తడబడి అనుమానాస్పదంగా వ్యవహరించారు. వారి ఇద్దరిని అదుపులో తీసుకొని సీఐ ముత్తి లింగం, ఎస్ ఐ కె వెంకటేష్ తమదైన శైలిలో విచారించారు. గత కొంత కాలంగా వియం బంజర పోలీస్ స్టేషన్ పరిధిలో 7, సత్తుపల్లిలో 3, వేంసూరులో 3, ఏలూరు జిల్లా పెద్ద వెగి లో 1, అశ్వరావుపేట, జంగారెడ్డి గూడెం ఏరియాలో 4 మొత్తంగా 18 మోటార్ సైకిల్ లను ఇద్దరు నిందితులు చోరీకి పాల్పడినట్లు వివరించారు. దొంగిలించిన 12 బైకులను అన్నపురెడ్డిపల్లి మండలం రాజాపురం గ్రామానికి చెందిన నలుగు రికి, పెనుబల్లి మండలం గంగదేవి పాడు గ్రామంలో నలుగురికి 4 వాహనాలను అమ్మి సొమ్ము చేసుకుని జల్సా లకు పాల్పడినట్లు తెలిపారు. మరో రెండు మోటార్ సైకిల్ ఎన్ఎస్పి కాలువ వద్ద దాచిపెట్టి వాటిని అమ్మేందుకు వెళుతూ విచారణలో పోలీసులకు పట్టు పడ్డట్టు ఏ సి పి రఘు వివరించారు. ఇద్దరు నిందుతులతో పాటు నిందితుల వద్ద నుండి ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన 8 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దొంగిలించిన వాహనాలు సుమారు రూ. 12.45 లక్షలు విలువ ఉంటాయని ఏసీపీ తెలియజేశారు. చాకచక్యంతో వ్యవహరించి అంతర్ జిల్లా బైక్ దొంగల గుట్టు రట్టు చేసిన సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం, వియ్యం బంజర్ ఎస్సై కె. వెంకటేష్, పోలీసు సిబ్బందులను ఏసీబీ రఘు అభినందించారు. బైక్ దొంగతనాల గుట్టుని రట్టు చేసి వాహనాల రికవరీలో చురుకైన పాత్ర పోషించిన పోలీసు సిబ్బంది రాజమల్లు, సురేష్, బాలకృష్ణ, బి. వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, మజీద్ పాషా, వెంకటేశ్వరరావు లకు ఏసీబీ రఘు రివార్డులను అందజేశారు.

# గురుకుల డిగ్రీ కాలేజీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-

మండల కేంద్రంలోని తెలంగాణ మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు ఆర్సిఓ సిహెచ్ రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్ సోమవారం ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025- 26 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయిందని, ఇందుకు సంబంధించి డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలకు, 2024- 25 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు అర్హులన్నారు. కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీఎస్), బీఎస్సీ( ఎంపీసీ), బీఎస్సీ (బిజెడ్సి), బీకాం( సీఏ), అండ్ బిఏ (హెచ్ఇఎస్) కోర్సులు ఉన్నాయని, కళాశాల ప్రవేశానికి విద్యార్థులకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు లేవన్నారు. అర్హులైన విద్యార్థులు నచ్చిన కోర్సు కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కళాశాలలో విద్యార్థులకు విద్యతోపాటు ఉచిత వసతి, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాం, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, అధునాతన లాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్, పీజీ కోచింగ్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ సదుపాయాలతో మెరుగైన విద్య అందించబడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఏప్రిల్ 16 నుండి మే 5 వరకు వెబ్సైట్లో దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఏవైనా వివరాల కొరకు 9059490623, 8500006 021, 9392540836, ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# వైరాలో కార్గో సేవలు పునః ప్రారంభం

**-ప్రజలు కార్గో సేవలు సద్వినియోగం చేసుకోవాలి-**

**డిపో మేనేజర్ శంకర్ రావు**



వైరాసూర్యమేజర్ న్యూస్::-

ఖమ్మం జిల్లా వైరా బస్టాండులో కార్గో సేవలు పునః ప్రారంభం అయినాయని ప్రజలు కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని మధిర డిపో మేనేజర్ డి శంకర్ రావు కోరారు. సోమవారం వైరాలు కార్గో సేవలను పునః ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా బస్టాండ్ పరిధిలోని ప్రజలందరూ కార్గో సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అతి తక్కువ ధరతో వేగంగా భద్రంగా మీకు అతి చేరువగా సరుకు రవాణా చేయబడును అని ఆయన అన్నారు. ప్రజలందరూ ఆర్టీసీ కార్గో సేవలను ఉపయోగించుకుంటూ సత్వర వస్తు రవాణా సౌకర్యానికి సహకరించాలని ఆయన కోరారు. వైరాలో కార్గో సేవలు సిహెచ్ నాగేశ్వరరావు ఏజెంట్ ద్వారా అందుతాయని ప్రతి ఒక్కరూ 8106501302 నెంబర్ సంప్రదిస్తూ కార్గో సేవల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్గో ఆపరేషన్ టీం లీడర్ ఎస్కె మునీర్ పాషా, మధిర డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉపేందర్, వైరా స్టేషన్ మేనేజర్, కంట్రోలర్ ఏజెంట్ సిహెచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వ్యక్తి మృతి..



మధిర, సూర్య మేజర్ న్యూస్:

ఖమ్మం జిల్లా మధిర మండల పరిధిలోని నిదాన పురం గ్రామం లో నివాసం ఉండే మేసిపోగు. రత్తయ్య(33) తండ్రి ఆదాం సోమవారం వడదెబ్బ తగిలి మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మేసిపోగు రత్తయ్య నిదానపురములో మేకల కాపరిగా జీవనం కొనసాగిస్తున్నాడు. సోమవారం ఉదయం మేకలను తోలుకొని పొలానికి వెళ్ళగా ఎండ తీవ్రతకు వడదెబ్బ తగలడంతో స్పృహ తప్పి పడిపోయాడు.అది గమనించిన కుటుంబ సభ్యులు ఆర్ఎంపీ వైద్యుడు దగ్గరికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమిస్తుందని మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకె ళ్లాలని సూచించారన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వైద్యం అందిస్తున్న సమయంలో మేసిపోగు రత్తయ్య చనిపోయాడని వైద్యులు తెలిపారు. మృదే హాన్ని పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగిం చారు.మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఉన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 22, ఏప్రిల్ 2025

# ప్రజా హితమే మా అభిమతం






## సిఆర్పిఎఫ్ 218 బెటాలియన్ కమాండెంట్ ఖలీద్ ఖాన్

## సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** మావోయిస్టుల వేటలో భద్రతా బలగాలు ఒకపక్క దండకారణ్యాన్ని జల్లెడ పడుతూ మరొకపక్క మావోయిస్టు ప్రభావిత గ్రామాల ప్రజలను సివిక్ యాక్షన్ పేరుతో అక్కున చేర్చుకొని వారి బాగోగులు చూస్తున్నారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు ఆకర్షితులవకుండా వారికి అన్ని సదుపాయాలను కల్పిస్తూ వారి అభిమానాన్ని చూరగొంటున్నారు. సోమవారం చతిస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామేడు మండలంలోని తోగ్గూడెం, టేకులేరు, తిప్పాపురం గ్రామాల్లోని ఆదివాసీ ప్రజల సౌకర్యార్థం సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా సి ఆర్ పి ఎఫ్ 218 బెటాలియన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కమాండెంట్ ఖలీద్ ఖాన్ పర్యవేక్షణలో 218 బెటాలియన్ కు చెందిన ముఖ్య వైద్యాధికారి డాక్టర్ రాజన్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయా గ్రామాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనారోగ్య బాధితులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజన్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రజల హితమే తమ అభిమతం అని తెలిపారు. గ్రామాల అభివృద్ధిలో భద్రతా బలగాల పాత్ర కచ్చితంగా ఉంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఆదివాసీ గ్రామాలలో నిర్వహించి వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఎదురైనా పరిష్కారం కోసం నేరుగా భద్రతా బలగాలకు చెందిన అధికారులను సంప్రదించవచ్చని, సమస్యలు పరిష్కారమయ్యే దిశగా తాము ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామస్తులతో ఆరోగ్య సంబంధమైన విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో 218 బెటాలియన్ కు చెందిన సహాయ కమాండెంట్లు సిల్క్ రామ్, సందీప్, పామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంచినీళ్ళు, డ్రైనేజీ, కరెంట్ సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం..





## క్రమబద్దికరణ పట్టాల పై ప్రభుత్వం,అధికారులు స్పష్టత ఇవ్వాలి

## సిపిఎం పట్టణ కార్యదర్శి,జిల్లా కమిటీ సభ్యుల డిమాండ్

## సిపిఎం అధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష చేపట్టిన బస్తి ప్రజలు

**కొత్తగూడెం మున్సిపాలిటీ, సూర్య (మేజర్ న్యూస్)-** మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ బస్తీ, బూడిద గడ్డ గాజులరాజమ్ బస్తి ప్రజల కు మంచినీళ్ల సమస్య తీవ్రతరం అవుతుందని, అప్రకటిత కరెంటు కోతలు ఎక్కువ ఉన్నాయని, క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని, డ్రైనేజీ పూడికలు తీయాలని తదితర సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హనుమాన్ బస్తీ సెంటర్లో ఒక్కరోజు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా బస్తీ నాయకులు గూగులోతు సక్రం అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ మాట్లాడుతూ బస్తి లలో సమస్యలు పరిష్కరించాలని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందనే చందంగా కిన్నెరసాని నీళ్ళు 10 రోజులకు ఒకసారి వస్తుందని, అప్రకటిత కరెంట్ కోత ఎక్కువగా ఉందని, డ్రైనేజీ పూడికలు తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని తదితర సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. మూడు బస్తీలలో 76 జీవో ప్రకారం క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వలేదని వారు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అవకతవకలు జరుగుతున్నాయని పారదర్శకత లోపించిందని ఇందిరమ్మ ఇండ్ల పేర్లను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వితంతు, వికలాంగులు ,వృద్ధాప్య పింఛన్లు దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వడం లేదన్నారు. ఇండ్ల స్థలాలు లేక ప్రజలు అద్దె ఇళ్లల్లో ఉంటూ చాలీచాలని కూలి బతుకులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే అర్హత కలిగిన వారందరికీ ఇండ్లు ఇందిరమ్మ పథకం పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రమబద్ధీకరణ పట్టాల వెబ్సైట్ ఓపెన్ చేసి పెండింగ్లో ఉన్న సమస్య పరిష్కరించాలని వారు కోరారు. బస్తీలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు సూరం ఐలయ్య, భూక్యా బాబు, ఎన్ ఎస్ రాజు, గిరి ,విజయ్ మోహన్ , రాంబాబు, రాము, చల్ల నరసింహారావు, అల్తాఫ్, సునీల్, కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ బహిరంగ సభకను జయప్రదం చేయాలి



## సింగరేణియులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

## టీబీజీకేఎస్ నేతలు కాపు కృష్ణ, వాసు కర్ల

**కొత్తగూడెంసింగరేణి సూర్య, (మేజర్న్యూస్) -** ఈ నెల 27వ తేదీన వరంగల్లో జరగనున్న టిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభకు తెలంగాణ బొగ్గు ఘని కార్మిక సంఘం(టీబీజీకె ఎస్) శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ యూనియన్ ప్రధాని కార్యదర్శి కాపు కృష్ణ, సంయుక్త కార్యదర్శి కిరణ్ కుమార్లు కోరారు. సోమవారం టీబీజీకేఎస్ కార్పొరేట్ కార్యాలయంలో తుమ్మ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి కార్మికులతోపాటు టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో సింగరేణి సంస్థ అభివృద్ధి తో పాటు సింగరేణి కార్మికులకు అనేక రకాలుగా సౌకర్యాలు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు టిబిజికేఎస్ ఇతర యూనియన్లకు చెందిన శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొనిపాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, కార్పొరేట్ ఉపాధ్యక్షులు తుమ్మ శ్రీనివాసరావు,కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గడప రాజయ్య,కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,కేంద్ర కమిటీ సభ్యులు కాగితపు విజయ్, సెంట్రల్ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సూరజ్,జెవిఆర్ ఓసీ పిట్ కార్యదర్శి తిరుపతి,బోరింగ్ శంకర్,ఈవి రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జిఎఫ్ ఆధ్వర్యంలో జ్యోతిరాణికి సన్మానం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** ప్రభుత్వ హెడ్మాస్టర్ గా, సామాజిక సేవకురాలిగా ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ ఫౌండర్ గా విశిష్ట సేవలు అందించి ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా ఎం. జ్యోతిరాణి కి కొత్తగూడెం కృష్ణా ఇన్ హెూటల్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా సన్మానం జరిగింది.సోమవారం ఎస్జీఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు డాక్టర్ నూరి మెహరున్నిసా ,చిట్టిమల్ల శ్వేత ఆధ్వర్యంలో జ్యోతి రాణి ణి గజమాలతో సత్కరించారు.శాలువా కప్పి జ్ఞాపిక ను అందజేశారు. తన సర్వీస్ లో ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులను తీర్చిదిద్దటంలో రాష్ట్ర,జాతీయస్థాయిలో అవార్డులు అందుకొని అధికారుల ప్రశంసలు అందుకున్న జ్యోతి రాణి శేష జీవితం ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఈ సందర్భంగా ఎస్.జి.ఎఫ్ సభ్యులు,ప్రతినిధులు సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, కోశాధికారి చిట్టి మళ్ల బ్రహ్మం చారి, జిల్లా ప్రతినిధులు జరీనా, హైమావతి, నసీం పాషా, సోనా, అంజలి,కళ్యాణి, సమ్మయ్య,ఖాదర్ మోహినుద్దీన్, విజయకుమార్,నజీర్, డింపుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో ప్రదర్శన




**కొత్తగూడెంఅర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** అందాల పోటీలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ సిపిఐఎంఎల్ మాస్ లైన్ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ నుండి గణేష్ టెంపుల్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడిన పిఓడబ్ల్యూ పూర్వ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వి, పిఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కే కల్పన,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జాటోత్ కృష్ణ, తదితరులు మాట్లాడుతూ మహిళలను కించపరుస్తూ మహిళలను ఒక సరుకుగా వినియోగిస్తూ విష సంస్కృతికి పెంచుతూ మిస్ వరల్డ్ ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా నిర్వహించాలనుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. దేశంలో రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకీ దాడులు మానభంగాలు అఘాయిత్యాలు ఎన్ని జరుగుతున్న స్పందించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిస్ వరల్డ్ అందాల పోటీల పేరుతో మహిళలపై జరిగే దాడులకు ఆద్యం పోసే విధంగా అందాల పోటీలు ఉన్నాయన్నారు. హైదరాబాద్ వేదికగా జరిగే అందాల పోటీలను వ్యతిరేకించాలని ప్రజల్ని ప్రజాస్వామిక వాదుల్ని కోరారు. వెంటనే అందాల పోటీలను రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అందాల పోటీలు అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రి. పిడిఎస్యు రాష్ట్ర నాయకులు శివ, టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్. ఏఐపీకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ధర్మ. పిఓడబ్ల్యు నాయకురాలు రూప సరోజ. ముత్తక్క, వెంకటమ్మ, దుర్గ. కే భూలక్ష్మి. మహేశ్వరి. టియుసిఐ జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, రాయల సిద్దు, ఎం చంద్రశేఖం, వీరభద్రం, కుంజా నాగమణి, పిడిఎస్యు జిల్లా నాయకులు పార్థసారథి. గని.అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# అదనపు సీనియర్ సివిల్ జడ్జిగా కర్నాటి కవిత



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు కర్నాటి కవితను కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి (ఫస్ట్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్ జడ్జి)గా నియమితులయ్యారు. ఈ మేరకు నాంపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి బదిలీపై సోమవారం కొత్తగూడెం కోర్టు కు వచ్చిన ఆమె బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జరిమానా




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు సోమవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ ఎస్ఐ, డి. రాఘవయ్య వాహనాలు తనిఖీ చేయుచుండగా ఒక్కరు అతిగా మద్యం తాగి తమ వాహనం నడుపు చుండగా అతనిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టగా ఆ కేసులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించడం తో పాటు సోమవారం మూడు గంటల పాటు ప్రభుత్వ ఆసుపత్రి పాల్వంచలో మెడికల్ సూపరింటెం డెంట్ ఆదేశించిన సర్వీసులను చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొత్తగూడెం త్రీటౌన్ ఎస్ఐ పురుషోత్తం వాహన తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి అతిగా మద్యం తాగి వాహనం నడుపుచుండగా బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్టుగా రుజువుగా కొత్తగూడెం కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా జరిమానా అతను చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ కె. నరేష్ వాహన తనిఖీ చేయుచుండగా మద్యం త్రాగి 8 మంది వాహనములు నడుపుచుండగా వారిని పరీక్షించగా మద్యం తాగినట్టు రుజువు కాగా వారిని కోర్ట్ లో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించిన 8 మందికి జరిమానా విధించగా చెల్లించారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్సై జి.విజయ తనిఖీ చేయుచుండగా ఒక వ్యక్తి వాహనాల రాకపోకలకు అంతరయం కలిగిస్తుందున కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించగా ఒక్కరికి జరిమానా విధించారు.

## రాధమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలో గుండెపుడి గ్రామ పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దుద్దుకూరి సుమంత్ అమ్మమ్మ యల్లంకి రాధమ్మ ఇటీవల మరణించారు. మండల కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గుగులోత్ ప్రియాంక, మహిళా నాయకురాళ్లు సుమంత్ నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి రాధమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ మండల మహిళలు ఆనగంటి లక్ష్మి, భోగ లక్ష్మీ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ రూ 500 కోట్లకు పెంచాలి





ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** న్యాయవాదుల సంక్షేమ ట్రస్ట్ కార్పస్ ఫండ్ ను రూ 100 కోట్ల నుంచి రూ 500 కోట్లకు పెంచాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసే వినతి పత్రం పై న్యాయవాదుల సంతకాలను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) బాధ్యులు కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో సేకరించారు.తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు 2019 లో జాబితాల ప్రకారం తెలంగాణ రాష్ట్ర అడ్వకేటస్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు న్యాయవాదులకు జారీ చేస్తున్నారని, 2019 తరువాత చనిపోయిన న్యాయవాదుల పేరిట కూడా ప్రీమియం చెల్లిస్తూ కార్డులు జారీ చేస్తున్నారని, దీనివల్ల ఇన్సూరెన్స్ కంపెనీకి లాభం, న్యాయవాదులకు నష్టం కలుగుతున్నదని, కనుక ప్రస్తుతం న్యాయవాదులుగా కొనసాగుతున్న వారి జాబితాను, అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ వారు బార్ కౌన్సిల్ నుంచి తెప్పించుకొని, బార్ అసోసియేషన్ల నుండి ఖాయం చేసుకొని, చనిపోయిన వారి పేర్లను తొలగించాలని, 2019 తరువాత నమోదైన న్యాయవాదులందరికి మెడికల్ ఇన్సూరెన్స్ హెల్త్ కార్డులు జారీ చేయాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు డిమాండ్ చేశారు.ప్రస్తుతమున్న రూ 2 లక్షల భీమా పరిమితిని రూ 10 లక్షలకు పెంచాలని, న్యాయవాదుల తల్లి తండ్రులకు కూడా హెల్త్ కార్డులు జారీ చేయాలని, ప్రసవంతో సహా అన్ని చికిత్సలకు హెల్త్ కార్డులు వర్తింప చేయాలని, చనిపోయిన న్యాయవాదులకు కూడా రూ 10 లక్షలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, వయోపరిమితితో నిమిత్తం లేకుండా న్యాయవాద కుటుంబ సభ్యులందరికీ హెల్త్ కార్డులు జారీ చేయాలని, తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు ఉన్న రూ 100 కోట్ల పై వచ్చే వడ్డీ హెల్త్ కార్డుల జారికి సరిపోనందున మరొక రూ 400 కోట్ల న్యాయవాదుల సంక్షేమ ట్రస్టు కు కేటాయించాలని, వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎల్.యు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు జె.శివరాం ప్రసాద్, కోర్టు కమిటీ కార్యదర్శి కిలారు పురుషోత్తం రావు, రాష్ట్ర మహిళా కన్వీనింగ్ కమిటీ సభ్యురాలు గాదె సునంద, జిల్లా కమిటీ సభ్యులు అరికాల రవి కుమార్, డి.రవి కుమార్, కోర్టు కమిటీ సభ్యులు డి. రాజేందర్, సీనియర్ న్యాయవాది వై.వి. రామారావు, న్యాయవాదులు ఏ.పద్మ కళ, పగిడిపల్లి రవి, బి.దేవదాసు, వి.రామకృష్ణ, కె.మహేష్ ఆనంద్, డి.సుబ్రమణ్యం, సి.హెచ్. విజయ్ కుమార్, వై. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పంద కార్మికులకు సి.యం.పి.యఫ్ ఖాతా స్లిప్స్ అందజేసిన జి.యం





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సింగరేణి కలరిస్ జిఎం కార్యాలయములో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇల్లందు ఏరియాలో పనిచేయుచున్న ఒప్పంద కార్మికులు 2022–23 సంవత్సరం వరకు తమ సి.యం.పి.యఫ్ ఖాతాలో జమ అయిన డబ్బులకు సంబంధించిన సి.యం.పి.యఫ్ ఖాతా మార్చి 2023 నాటికి ముగింపు మొత్తం (స్లిప్స్) వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఒప్పంద కార్మికులు అందరూ సి.యం.పి.యఫ్ రికవరీ అయ్యే విధంగా చూసుకోవాలని దానివల్ల కలిగే ప్రయోజనాలు ప్రతి ఉద్యోగి తెలుసుకోవాలని, అదే విధంగా సి.యం.పి.యఫ్ ఖాతాలో ఉన్న మొత్తము ఉద్యోగులు తెలుసుకునే విధంగా నూతన విధానాలను అవలంబిస్తామని తెలిపారు. తదుపరి కాంట్రాక్ట్ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ కు సంబంధించిన రిఫండ్ క్లెయిమ్స్ పొందిన వారికి జియం చేతులమీదుగా పే ఆర్డర్లు అందజేశారు. తదనంతరం ల్యాబ్ టెక్నీషియన్ గా ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగికి ప్రసూతి సెలవు జారీచేయించి సంభందిత రుసుమును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ జి ఎం(ఐఇడి) యం.గిరిధర్ రావు ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డీజీఎం పర్సనల్ మోహన్ రావు, డీజీఎం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధు బాబు, పర్చేస్ ఆధికారి దిలీప్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆధికారి అంజి రెడ్డి, ఎస్ సి (సివిల్) ఆర్.వెంకటేశం, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సాయి స్వరూప్, అజయ్ గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ సారయ్య ప్రాతినిధ్య సంఘం నుంచి జి.సత్యనారాయణ, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామాల సమస్యలపై కార్యదర్శులకు వినతి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్)పల్లె గ్రామాల సమస్యలపై వారం రోజుల పాటు సర్వే నిర్వహించిన సీపీఐ(ఎం) వాటి పరిష్కారానికి నడుంబిగించింది.దానిలో భాగంగా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళటానికి ముందుగా సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేసింది. చీమలపాడు, ఎర్రబోడు గ్రామపంచాయతీ కార్యదర్శులకు సమస్యలతో కూడిన వినతి అందించి సమస్యలను పరిష్కరించాలని కోరింది. పంచాయతీలకు ప్రభుత్వం నిధులు ఇవ్వక పోవటంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని వినతిలో తెలిపారు. డ్రైనేజీ, వ్యవస్థ, అంతర్గత రహదారులకు ప్రజాప్రతినిధులకు ఆర్జీలు పెట్టిన మంజూరు కావటం లేదని తెలిపారు. పక్కా ఇండ్లు రాలేదు. రేషన్ కార్డులు లేక ప్రభుత్వం పథకాలు అందటం లేదని వారు వినతిలో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 420 హామీలు పక్కనెపట్టి కనీసం ఆరుగ్యారంటీల్కెన అమలు చేస్తుందని ప్రజలు ఎదురుచూచిన ఫలితం కానరాలేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు రూ.2500 అమలు ఊసులేదన్నారు. ప్రజా



సమస్యలను ప్రభుత్వానికి విన్నవించాలని కోరారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం 22న కారేపల్లి మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిసు_న్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు వజ్జా రామారావు, నాయకులు యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, పండగ కొండయ్య, కల్తీ రామచంద్రయ్య, కుర్సం శ్రీను, కరపటి సీతారాములు, రాందాస్, దొడ్డ నగేష్ పాల్గొన్నారు.

# ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు.......

## -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, -రైస్ మిల్లర్లు ధాన్యం తరుగు తీయవద్దు

## -ధాన్యం కొనుగోలుపై మిల్లర్లు, అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

యాసంగి పంట కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించని పక్షంలో సదరు కేంద్రాల నిర్వహకులపై చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన ఎఫ్.ఏ.క్యూ. ప్రమాణాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు.యాసంగి సీజన్ లో వచ్చే ధాన్యం జిల్లాలోని రైస్ మిల్లులకు అలాట్మెంట్ చేశామని, కొనుగోలు ప్రక్రియకు మిల్లర్లు సహకారం






అందించాలని, ప్రతి మిల్లర్ తప్పనిసరిగా ధాన్యం దింపుకోవాలని అన్నారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు పంపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లో తరుగు తీయడానికి వీలు లేదని అన్నారు. ధాన్యం తూర్పారా పట్టిన తర్వాత మాత్రమే రైస్ మిల్లులకు తరలిస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించే సమయంలో నాణ్యత ప్రమాణాలను వ్యవసాయ విస్తరణ అధికారి సర్టిఫై చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసిల్దార్ లు విజయ్ బాబు, సత్యనారాయణ, పవన్ కుమార్, మిల్లర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

# క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - 35 మందికి రూ.11.23 లక్షల మేరకు లబ్ధి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్ళలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి మంజూరైన చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో 35 మందికి రూ.11.23 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన ప్రజలకు లబ్ధి చేకూరింది. సందర్భంగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు వరం లాంటిదని తెలిపారు. అందుకే.. వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ప్రణాళిక ప్రకారం చెక్కులు మంజూరు చేస్తోందని, అవవకాశాన్ని అర్హులైన పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు హరినాథ బాబు, తిరుమలాయపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్,



కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, అనంత రెడ్డి, ముస్తఫా, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మంకేన వాసు, లింగాల రవి, కాంపాటి వెంకన్న, పాపా నాయక్, కానుగుల రాధాకృష్ణ, దేగల ఉపేందర్, బాణోత్ హరినాథ్, ఊటుకూరి రంజిత్, గద్దం శ్రీకళా రెడ్డి పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చయ్య కుమారుడు అఖిల్, రేవతి దంపతులకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, ఖమ్మం డీసీసీ అధ్యక్షుడు, దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు, గంట వెంకట్రావు, గంట కృష్ణ, షేక్ మదర్ సాహెబ్, కట్ల సత్యనారాయణ, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## -సూపర్వైజర్ వి.లలితమ్మ

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్**



సంపూర్ణ ఆరోగ్యానికి పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని సూపర్వైజ ర్ వి.లలితమ్మ అన్నారు.కామేపల్లి మండలం పొన్నెకల్ రైతు వేదికలో పోషణ పక్షం కార్యక్రమం సెక్టార్ స్థాయిలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా 1000 రోజుల ప్రాముఖ్యతను, పోషకాహారం, మిల్లెట్స్ ప్రాముఖ్యతను వివరించారు.కిషోర బాలికలకు అ వగాహన కల్పించారు. పోషకా హార ఎగ్జిబిషన్ నిర్వహించా రు.సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాస వంటి కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గోవింద్రాల సెక్టర్ సూపర్వైజర్ వి.లలితమ్మ మాట్లాడుతూ ఆకుకూరలు తిని ఆరోగ్యంగా ఉండాలని గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలను కోరారు.ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోటే శ్వరి, విజయశ్రీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు లీలా వినోద,బర్లగూడెం, పొన్నెకల్ హెల్త్ విజిటర్స్,ఏ ఈ ఓ జి.ఉషా, పంచాయతీ కార్య దర్శి వసంత , పొన్నెకల్ అంగ న్వాడి టీచర్లు ఝాన్సీ, జ్యోతి లక్ష్మి, ఆశా కార్యకర్తలు,గోవిం ద్రాల సెక్టార్ అంగన్వాడి టీచ ర్లు పాల్గొన్నారు.

# ఖమ్మం- దేవరపల్లి హైవే నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన ఖమ్మ ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




దేవరపల్లి నేషనల్ హైవే నిర్మాణ పనుల పురోగతిని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం పరిశీలించారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ బ్రిడ్జి వద్ద నుంచి కోదాడ మార్గంలో, ధంసలాపురం వరకు ఎన్ హెచ్ ఏఐ పీడీ దివ్యతో కలిసి స్వయంగా పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి మేరకు.. ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రిని కలిసి ధంసలాపురం వద్ద సర్వీస్ రోడ్ మంజూరు చేయించగలిగామని అన్నారు. వీలైనంత త్వరగా దేవరపల్లి హైవే నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత అగ్రహారం రైల్వే బ్రిడ్జి నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. స్థానికులు పలు సమస్యలను వివరించగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో..: మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ బాబు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్ర శేఖర్, బ్రహ్మ రెడ్డి, తమ్మినేని నవీన్, రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ భద్రకాళి, అంబేద్కర్, నార్ల శ్రీనివాస్, నందగిరి శ్రీనివాస్, ఆయా ప్రాంతాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ 2 నాటికి భూభారతి పైలట్ మండలాల్లో భూ సమస్యల పరిష్కారం

## -వచ్చేనెల నుంచి గ్రామపరిపాలనా అధికారులు

## -రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి







**హైదరాబాద్ / నల్గొండ/ రంగారెడ్డి:- ఖమ్మం సూర్య న్యూస్**

భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలోని భూ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.భూభారతి పేదలు, బడుగు, బలహీన వర్గాలు, రైతులకు, భూములున్న ఆసాముల కోసం తీసుకొచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుక ువచ్చిన తెలంగాణ భూ భారతి- 2025 చట్టంపై నిర్వహిస్తున్న అవగ ాహన సదస్సులలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లా చందంపేట మండలం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికై రాష్ట్రంలోని 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోవడం జరిగిందని, ఈ నెలాఖరునాటికి ఈ పైలెట్ ప్రాజెక్టు పూర్తవుతుందన్నారు. వచ్చే నెల 1 నుంచి గ్రామపరినపాలనాధికారుల నియామక చర్యలు ప్రారంభమవుతాయని మంత్రి గారు తెలిపారు. జూన్ 2 నుండి ఈ పైలెట్ మండలాలలో వ్యవసాయ భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నామని తెలిపారు. మే 1 నుండి అన్ని జిల్లాలలో ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకోనున్నామని, అత్యంత వెనుకబడిన చందంపేట మండలాన్ని కూడా పైలెట్ మండలంగా తీసుకునే విషయమై ఆలోచిస్తామని తెలిపారు. జూన్ 2 నుండి ప్రతి గ్రామానికి తహసిల్దార్ స్థాయి అధికారులు గ్రామానికి వచ్చి భూ సమస్యల పై దరఖాస్తులు తీసుకుంటారని, రైతులు ఒక రూపాయి కూడా చెల్లించకుండా రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూముల సర్వే కోసం 6000 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమించనున్నామని, ప్రతి గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి చొప్పున 10695 మందిని వచ్చే నెల మొదటివారం నుండి పంపించనున్నామని ఆయన వెల్లడించారు. ప్రతి మనిషికి ఆధార్ లాగే భూదార్ కార్డు ను ఇచ్చి ఖాతా నెంబర్ ను ఇవ్వనున్నమన్నారు. గతంలో భూములు అమ్మిన, కొన్న మ్యాపింగ్ లేదని, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా భూమి రిజిస్ట్రేషన్ సమయంలోనే సర్వే మ్యాప్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసేలా చట్టంలో తీసుకురావడం జరిగిందని వెల్లడించారు. సాదా బైనామాలకు ధరణిలో ఎలాంటి అవకాశం లేదని,భూ భారతిలో దీనిని పరిష్కరించనున్నామని, తొమ్మిది లక్షల 26 వేల సాదా బైనామా దరఖాస్తులున్నాయని ,వాటిలో న్యాయమైన వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. ప్రతి పేద వాడి కన్నీళ్లు తుడిచేందుకు తీసుకువచ్చిన చట్టం భూ భారతి చట్టం అని, ఈ చట్టాన్ని అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని, చట్టాన్ని బాగా అమలు చేసి ప్రజలకు ఉపయోగపడే చుట్టంగా చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. గతంలో పట్టాలిచ్చిన డి- లిమిటేషన్ ఫారెస్ట్ భూములను పరిశీలించి, ఎవరికి ఎంత భూమి ఉందో నిజంగా సాగులో ఉన్న రైతులకు పట్టాలు ఇస్తామని తెలిపారు. పునరావాసకాలనీల ఏర్పాటు సందర్భంగా, ఒక చోట నుండి మరోచోటికి రైతులు వెళ్లిన సందర్భంలో రైతులకు ఇచ్చిన భూముల డీ లిమిటేషన్ విషయంలో ఇప్పటివరకు ఇబ్బందులు పడ్డారని, అలాగే డీ నోటిఫికేషన్ భూముల విషయంలో కూడా ఇబ్బం దులు ఎదుర్కొన్నారని, ధరణి సమయంలో ప్రభుత్వం వద్దకు ప్రజలు వెళ్లాల్సి వచ్చేదని, వీటన్నిటికీ పూర్తిగా న్యాయం జరిగేలా భూ భారతి లో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. తమది సమస్యలను పరిష్కరించే ప్రభుత్వమని చేతల ద్వారా నిరూపిస్తున్నామని మంత్రి వెల్లడించారు. సమాశంలో క శాసనసభ్యులు బాలునాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ,జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ,దేవరకొండ అదనపు ఎస్ పి మౌనిక, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అంగన్వాడి బడి ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు..

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**





తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ కూసు మంచి మండలం నాయకన్ గూడెం సెక్టార్ పరిధిలో భగత్ వీడు గ్రామ ంలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక సీమంతాలు అన్నప్రాసనలు అక్షరాభ్యా సం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్ర ˘మాలు నిర్వహించడం జరిగింది. ఈ కార ్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక ్ట సీడీపీఓ కవిత గర్భిణీలను ఉద్దేశించి ప్రసంగిస్తూ 1000 రోజుల ప్రాముఖ్యత గర్భిణీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఐఎఫ్ఎ రక్తహీనత వీటన్నిటి గురించి వివరించడం జరిగింది... అలాగే ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన కూసుమంచి మండలం ఎమ్మార్వో కరుణశ్రీ గర్భిణీలు బాలింతలు పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు.. అలాగే నాయకన గూడెం సబ్ సెంటర్ డాక్టర్ ఆశ మాట్లాడుతూ గర్భిణీలు తీసుకోవలసిన ఐరన్ ,కాల్షియం టాబ్లెట్స్, గర్భిణీల ఏఎన్సీ ల గురించి వివరించారు. హాజరైన వారందరి చేత పోషణప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడీ టీచర్స్ ,భగత్ వీడు తండా ప్రైమరీ స్కూల్ టీచర్స్ పంచాయతీ సెక్రటరీ, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు..

**పాలేరు సెక్టారులో..**

పాలేరు సెక్టార్ పరిధిలో పోషణ పక్షంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం ఫుడ్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమలాయపాలెం ప్రాజెక్టు సీడీపీఓ కవిత, కూసుమంచి మండలం మెడికల్ ఆఫీస్ సాయి, పాలేరు సబ్ సెంటర్ ఏఎన్ఎం, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ పుష్పవతి, రమాదేవి,సువర్చల,ఉమ, అంగన్వాడీ టీచర్స్, పంచాయతీ సెక్రటరీ హరీష్,సైదులు, ఏఎన్ఎం, ఆశా వర్కర్స్,హెల్త్ సూపర్వైజర్ కిరణ్, గ్రామంలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.

## స్టేషనరీ, ప్రింటింగ్, ఎలక్ట్రికల్ ఐటమ్స్ సప్లై చేయుటకు టెండర్లు దాఖలు చేయాలి ....

### -జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

### -అర్హత గల ఏజెన్సీలు మే 9 లోగా టెండర్ ఫారాలు సమర్పించాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం నందు రెండు సంవత్సరాల కాల పరిమితి కొరకు జనరల్ స్టేషనరీ, ప్రింటింగ్, ఎలక్ట్రికల్ ఐటమ్స్ సప్లై చేయుటకు అర్హత గల ఏజెన్సీలు టెండర్లను మే-9 లోగా దాఖలు చేయాలని జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మే - 2 లోగా కార్యాలయ పనివేళల్లో 5 వేల రూపాయలు డిమాండ్ డ్రాఫ్ట్/బ్యాంకర్ చెక్ మెడికల్ సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మం పేరున తీసి టెండర్ ఫారాలను పొంది, తిరిగి మే-9 లోగా సమర్పించాలని డాక్టర్ కిరణ్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మేడే సందర్భంగా 200 బండ్లు తో టూ వీలర్ ర్యాలీ - వై విక్రమ్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




మే 1వ తారీఖున ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం బైపాస్ రోడ్ పెద్ద కూరగాయల మార్కెట్ నుంచి %జ×ుఖ% ఆధ్వర్యంలో 200 బండ్లతో టూ వీలర్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు %ఎఉబ% జిల్లా ఉపాధ్యక్షుడు వై విక్రమ్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన మార్కెట్ హమాలీ సమావేశం వై విక్రమ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కనీస వేతన చట్టాలను అమలు చేయకుండా వారి హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడు చట్టాలను తీసుకురావడం దుర్మార్గమని, ఈ లేబర్ కూడా చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులంతా దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యమై మిలిటెంట్ ఉద్యమాలు చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో ఆనాడు కార్మికులు చిందించిన రక్తంలో నుంచి పుట్టిన ఈ కార్మిక జెండా కార్మిక వర్గానికి అండ అని ఆ అమరవీరుల స్ఫూర్తితో ఈ మేడే కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని కోరారు ఖమ్మం నగరంలో ఈ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి క్యాడర్ సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్నటువంటి అసంఘటిత కార్మికులు కనీస వేతనాలు లేక, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని, పని గంటలు పెరిగి వారిపై పని ఒత్తిడి పెరుగుతుందని, దాంతోపాటు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల వల్ల వచ్చే వేతనాలు సరిపోక ఆర్థికంగా కార్మికులకు కృంగిపోతున్నారని అన్నారు. కార్మికులు ఈ సమస్యలపై పోరాటాలు చేస్తే తప్ప ప్రభుత్వాలు వాటంతట అవి పరిష్కరించే పరిస్థితుల్లో లేవని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు మేడే స్ఫూర్తితో నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో %ఎఉబ% జిల్లా నాయకులు బోడపట్ల సుదర్శన్, సీతయ్య, సైదులు, బీరప్ప, సత్యనారాయణ, శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు

## అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ గోబ్యాక్

**-భారత వ్యవసాయ మార్కెట్ ను కబలించే యత్నం లో భాగంగా అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ పర్యటన**

**- బొంతు రాంబాబు**

వైరాసూర్యమేజర్ న్యూస్ః



భారత వ్యవసాయ మార్కెట్ కబలించే ఉద్దేశం తో నే అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ పర్యటన అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద రైతులు వాన్స్ గోబ్యాక్ అమ్మకానికి ఇండియా లేదు అంటూ దేశ వ్యాప్తంగా నిరసన లో భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రెండవ సారి అధికారం చేపట్టిన తరువాత వాణిజ్య పన్నుల, సుంకాలు పేరుతో భారత దేశంలో కి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఎగుమతి కి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు అని అన్నారు,గతం లోనే భారత ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల కు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు చేయడం తో ప్రపంచ వాణిజ్య సంస్థ "డబ్ల్యూటీఓ"లో కేసు వేసింది అన్నారు. అమెరికా వాణిజ్య పన్నుల ఒత్తిడి కి భారత ప్రభుత్వం లొంగిపోతే భారత దేశంలో వ్యవసాయం మరింత సంక్షోభం లోకి పోతుంది అన్నారు. అమెరికా లో ట్రంప్ ఆర్థిక, వాణిజ్య పన్నుల విధానం పై ప్రజలు తిరుగుబాటు బావుటా ఎగురవేసి ఆందోళన చెస్తున్నారు అని అన్నారు, ఇప్పటికే అమెరికా నుంచి పత్తి దిగుమతి ఎక్కువ అయింది అని అమెరికా వ్యవసాయ ఉత్పత్తుల పై సుంకాలు భారత తక్కువ చేస్తే వరి ధాన్యం, గోధుమలు, మొక్కజొన్న,పాలు, దిగుమతులు పెరిగి భారత దేశం లో వ్యవసాయ ఉత్పత్తుల కి ధరలు లేక రైతులు పూర్తిగా దెబ్బతిన్నే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా వీరభద్రం, తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మండల అధ్యక్షులు మేడా శరబంధి, మాజీ సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య,గరికపాడు సోసైటి డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి, సంక్రాంతి పురుషోత్తం, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ , గుమ్మా నరిసింహారావు,సిఐటియు నాయకులు సుంకర సుధాకర్, రైతు నాయకులు రుద్రాక్షల వెంకటయ్య , కామినేని రవి, ఇనుప నూరి శ్రీనివాసరావు మాడపాటి రాజేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై ఆగ్రహించిన సిపిఎం

## -వందలాది మందితో భారీ ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్న

వైరాసూర్యమేజర్ న్యూస్ః-



వైరా రూరల్ మండల పరిధిలో గల గ్రామాల్లో స్థానిక సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గత 15 రోజులుగా సర్వే అధ్యయనం చేయడం జరిగింది. సర్వేలో వెలుగు చూసిన సమస్యలపై సిపిఎం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వందలాదిగా ప్రజలు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కు, మండల అభివృద్ధి అధికారికి మెమోరాండం సమర్పించారు. ఈ భారీ ర్యాలీ ధర్నాలో సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పాల్గొని మాట్లాడుతూ పల్లెల్లో స్థానిక సమస్యలు అనేకం మా దృష్టికి వచ్చాయని అన్నారు. మిషన్ భగీరథ మంచినీరు అన్ని గ్రామాలకు సరఫరా జరగటం లేదని, గ్రామాల్లో వీధిలైట్ల సమస్య ఉందని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పారిశు ధ్యం కుంటు పడింది అని అన్నారు. ఉపాధి హామీ పనికి బిల్లులు రావట్లేదని, అందరికీ ఉపాధి పని కల్పించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు మహిళలకు నెలకు 2500 రూపాయలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయలు, బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ, నిరుద్యోగులు అందరికీ ఉద్యోగాలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వ ర్యంలో పోరాటాలు ఉద్యమాలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వ హిస్తామని పార్టీ శ్రేణులు ప్రజలు పార్టీచే పిలుప ు్లకు సన్నద్ధులై ఉండా లని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. గ్రా మాల అభివృద్ధి జరగాలంటే గ్రామానికి 10 లక్షల రూపాయలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు . గ్రామ పంచాయతీలకు వెంటనే ఎన్నికలు జరిపించాలని ఆయనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం లాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజాగ్రహానికి గురి కావాల్సి వస్తుందని అన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై అధికారులు ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు శంకర సుధాకర్, సిపిఎం వైరా రూరల్ మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, మాగంటి తిరుమల రావు, మండల కమిటీ సభ్యులు కిలారు శ్రీనివాసరావు, ద్రోణాదుల నాగేశ్వరరావు, బాణాల వెంకట్రావమ్మ, బాజోజు రమణ, చిత్తారు నాగరాజు, కారుమంచి జయరావు, మేడా శ రాబంది, షేక్ మొయిద్దీన్, షేక్ మజీద్, చిత్తార్ లక్ష్మణ్, షేక్ జాని మియా, తుమ్మల జాన్ పాపయ్య, రుద్రాక్షల వెంకటాచారి, బాణాల కృష్ణమాచారి, షేక్ మజీద్ బి, తాళ్లూరి నాగేశ్వరరావు, వెంపటి రాజా, నల్లమల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## వరంగల్లో గులాబీ పండుగకు తరలిద్దాం

**-ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం..ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు**

**సింగరేణి సూర్య మే డే న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 21)వరంగల్ ఎల్కతుర్తిలో జరుగు గుల ాబీ పండుగగు ప్రజలను భారీగా తరలిద్దామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు లు అన్నారు. సోమవారం కారేపల్లి క్రాస్ రోడ్లో సిద్ధం నాగయ్య నివాసం జరిగి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజలు ఏకతాటిపైకి తెచ్చి వలస పాలకుల ఏలిక నుండి ప్రజలను విముక్తి చేసిన బీఆర్ఎస్ పార్టీ 25 వసంతాలు అయిన సందర్భంగా ఈ నెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేశామన్నారు.ఈ సభకు వైరా నియోజకవర్గం నుండి భారీగా ప్రజలు తరలివెళ్లేందుకు స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గులాబి పండుగ వేడుకల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం చేయటం ద్వారా ప్రజావ్యతిరేక కాంగ్రెస్ పాలనకు హెచ్చరిక చేయాలని కోరారు. సభకు వెళ్లే రోజు ప్రతీ గ్రామంలో గులాబీజెండాలను ఎగురువేయాలని కోరారు. ఈసమావేశంలో ఆత్మకమిటీ వైరా నియోజకవర్గ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ సొసైటీ సభ్యుడు ఆడప పుల్లారావు, బీఆర్ఎస్ నాయకులు బానోత్ రాందాస్ నాయక్, దాచేపల్లి కఅష్ణారెడ్డి, మద్దెబోయిన సత్యనారాయణ, సిద్ధంసెట్టి పెద్దనాగయ్య పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**-భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి, -భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**-నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్**





ఖమ్మం (సూర్య బ్యూరో):

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. అప్పల నర్సింహపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 94, రాజారాంపేట గ్రామానికి సంబంధించి 54, కోరట్లగూడెం గ్రామానికి సంబంధించి 95 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి...

**-భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్ రాజేశ్వరి**
**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**
**-నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను తనిఖీ చేసిన భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -21**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని భూ సేకరణ ప్రత్యేక ఉప కలెక్టర్, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం అప్పల నర్సింహాపురం, రాజారాంపేట, కోరట్లగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతు ందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. అప్పల నర్సింహపురం తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 94, రాజారాంపేట గ్రామానికి సంబంధించి 54, కోరట్లగూడెం గ్రామానికి సంబంధించి 95 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, నాయబ్ తహసీల్దార్ ఇమ్రాన్, ఆర్ఐ లు శ్రీనివాస్, రవి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్తుడు అరెస్టు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీస్ వారిచే ఒక సైబర్ నేరస్తుడు సోమవారం అరెస్ట్ చేయబడ్డాడు

**నేరస్తుల వివరములు :**

ఎం.కెతమిళగన్,(37) వృత్తి: ల్యాబ్ టెక్నీషియన్ ఇందిరా నగర్, , రామంతాపూర్, అంబర్పేట, హైదరాబాద్, తెలంగాణ.

**నేరం యొక్క వివరములు :** తేది: 21.12.2024 న ఫిర్యాది యొక్క పిటిషన్ పైన సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, ఖమ్మం నందు కేసు నమోట్కంది. ముద్దాయి తమిళగన్ ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి బాదితునికి ఆనెస్ట్ ప్రైవేట్ ఉద్యోగం ఇప్పిస్తామని తరువాత ఇన్వెస్ట్మెంట్స్ చేస్తే ఎక్కువ డబ్బులు వస్తాయని అతనిని మోసం చేసి అతనా వద్ద నుంచి మొత్తం9,25,575/- లను దోచుకొన్నారు. అట్టి దోచుకొన్న డబ్బులను ముద్దాయిలు వారి యొక్క బ్యాంక్ అకౌంటు లకు పంపుకున్నారు. విచారణ లో తమిళగన్ బ్యాంక్ అకౌంటు నకు బాదితుని డబ్బులు జమ అయినట్టు రుజువు కావటంతో అతనిని అరెస్ట్ చేయగా అతను ఇంకా కొంతమంది మంది ముద్దాయిలతో కలిసి ఇట్టి నేరం చేశారని ఒప్పుకొనగా. అతని రిమాండ్ నిమిత్తం ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టు నందు హాజరు పరుచనైనది. ఇట్టి విచారణ ల తమిళగన్ యొక్క



అకౌంటు మీద ఇంకా మరో పదిహేడు (17) కేసులు నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ నందు నమోదు అయినట్లు తెలిసింది. అరెస్ట్ : అట్టి కేసును ఛేదించటానికి సైబర్ క్రైమ్ ఖమ్మం పోలీస్ వారు అహర్నిశలు శ్రమించి, ఈరోజు అనగా తేది: 21.04.2025 న నమ్మదగ్గ సమాచారంతో ముద్దాయి అయిన తమిళగన్ ను అరెస్ట్ చేసి అతనిని అక్కడి నుంచి ఖమ్మం తీసుకవచ్చి కోర్టు నందు హాజరుపరుచనైనది. ఇట్టి కేసుని ఛేదించడంలో ముఖ్య పాత్ర వహించిన అధికారులు, సైబర్ క్రైమ్ డిఎస్పి ఫణిందర్.రంజిత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కృష్ణ రావు, కానిస్టేబుల్ కిషన్ రావు, క సిబ్బంది ని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ అభినదించినారు.

# పాము కాటుతో వ్యక్తి మృతి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** తిరుమలాయపాలెం మండలంలోని మేకల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కుక్కల తండా కి చెందిన గుగులోతు కిషన్ (38) పాము కాటుతో మృతి చెందాడు. కిషన్ సోమవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో గడ్డివాము సర్దుతుండగా పాముకాటు వేసింది. వెంటనే మేల కుని పాము ను చంపే ప్రయత్నంలో పాము తప్పి ంచుకుంది . ఆ తర్వాత కుటుంబసభ్యులు అతడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుప త్రికి తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందాడు. ఘటపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేపట్టారు.

# పమ్మి రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం






**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-** ముదిగొండ మండలం పరిధిలోని పమ్మి రైతు వేదికలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర పాల్గొన్నారు. మండల పరిధి గ్రామాలలో ఉన్నా ఎరువులు షాపులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎరువులు గిడ్డంగులను తనిఖీ చేసి వనకాలం పంటకు తగిన మోతాదులో ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్స్ కు సూచించారు. అలాగే వానకాలం సీజన్ ముందస్తు చర్యగా నాకిలి వితనాలా విషయంలో రైతులు జాగ్రతలు వహించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి లిఖిత, మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్, ఎరువుల డీలర్స్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పుడమి వేడి తగ్గించండి - ధరిత్రి కష్టాలు తీర్చండి

**-రాజన్నను మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం రోటరీ క్లబ్ సభ్యులు గ్రీన్ వారియర్ జేవీఎస్ చంద్రశేఖర్**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 21 :** ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా జాతీయ అధ్యక్షుడు రత్న తారక రాజన్నను జేవీఎస్ చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారుధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 సందర్భంగా ఖమ్మం రోటరీ క్లబ్ నెంబర్ గ్రీన్ వారియర్ గా అనేకమంది ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన జేవిఎస్ చంద్రశేఖర్ మాట్లాడుతూ "ఒకే ఒక్క భూమి" అనే నినాదంతో పర్యావరణ సమతుల్యత కోసం అందరూ నడుంబిగించి భూమాత పరిరక్షణ సుసాధ్యం చేసుకోవాలి అంటూ అడవుల తరుగుదల వాతావరణ మార్పుల మూలంగా భూమాత మనగుడ కష్ట కాలంలో పడింది బుగోళంపై అరుదైన సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను వేగంగా కోల్పోతున్నాము గడిచిన దశాబ్ద కాలంలోనే భూతాపం ఒక డిగ్రీ సెల్సియస్ పెరిగింది భూతాపం 0.5 డిగ్రీలు పెరిగింది అంటే ప్రకృతి వైపరీత్యాలు ఇంకా ఘోరమైన అనుభవాలను చవిచూపించే ప్రమాదం ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయని



పేర్కొన్నారు, వాయు కాలుష్యం తగ్గించే దిశగా ప్రజల జీవన శైలిలో మార్పులు తీసుకొచ్చే తీరాన ప్రజా రవాణా వ్యవస్థ వినియోగాన్ని పెంచుకోవాలి అటవీ వనాల పెంపకం వాతావరణ మార్పుల కోసం రూపుదిద్దుకోవలసిన ప్రణాళికలు నిధుల కేటాయింపు వంటి అంశాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కొనసాగించాలి పర్యావరణ అంశాలను పరిరక్షించే చర్యలను ముమ్మరంగా చేయాలి విశ్వంలో లక్షలాది నక్షత్ర మండలాలు వాటిలో లక్షలాది గ్రహాలు ఉన్న అందులో మానవా మానవాళి మనుగడను సాగిస్తున్నది భూగోళం ఒకటే అందుచేత దానిని గుర్తించి ఇప్పటి నుంచే తగిన చర్యలు తీసుకోవాలని అలా చేయడం ద్వారా మానవాళి భవిష్యత్తుకు భరోసా ఉంటుందని తెలియజేశారుఅవేర్నెస్ కార్యక్రమంలో పలు సంఘ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.